## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ


بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక

*Weekly* **BADAR**
**Qadian**

సంపుటి 6 సంచిక 14

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**08 ఏప్రిల్ 2021 క్రీ, శ.** **08 షహాదత్ 1400 హి, శ.**

**25 షహబాన్ 1442 హి, ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَتَعَاوَنُوْا عَلَى الْبِرِّ وَالتَّقْوٰى ۖ
وَلَا تَعَاوَنُوْا عَلَى الْاِثْمِ وَالْعُدْوَانِ ۖ
وَاتَّقُوا اللّٰهَ ۗ اِنَّ اللّٰهَ شَدِيْدُ الْعِقَابِ

అనువాదం: సన్మార్గమునందును, ధర్మాచరణము నందును పరస్పర సహాయపడుము, అత్యాచారము నందును, పాపా చారము నందును పరస్పరము సహాయము చేసుకొనకుడు. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా అల్లాహ్ శిక్షించుటలో చాలా కఠినుడు. (మాయిదా: 3).

**అరబి భాషను నేర్చుకోండి. ఎందుకనగా అరబి భాష పరిజ్ఞానం లేకుండా ఖుర్ఆన్ మజీద్‌ను అర్థం చేసుకోవడం సాధ్యంకాదు. కావున అనువాదంను చదవడం కొరకు, సాధ్యమై నంత మేరకు కొంచం కొంచంగా అరబి భాషను నేర్చుకోవ డానికి ప్రయత్నించాలి. ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

నేను మీకు తెల్పు సత్యమేమనగా, తల్లి దండ్రులను వదిలి పెట్టిన వారెవ్వరు కూడ శుభములను పొందలేరు. కావున సదుద్దేశంతో, సద్భావనతో పూర్తి వినయ విధేయతలను ప్రదర్శిస్తూ అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) భోధనలకు అనుగుణముగా నడుచుకొనుటకు సిద్ధముగా ఉండుము. వినక పోయినచో మీఇష్టం. నచ్చజెప్పడం మా బాధ్యత.

నా జమాఅత్ సభ్యులకు నేను చేయు ఉపదేశమే మనగా, అరబి భాషను నేర్చుకోండి. ఎందుకనగా అరబి భాష పరిజ్ఞానం లేకుండా ఖుర్ఆన్ మజీద్‌ను అర్థం చేసుకోవడం సాధ్యంకాదు. కావున అనువాదంను చదవడం కొరకు, సాధ్యమై నంత మేరకు కొంచం కొంచంగా అరబి భాషను నేర్చుకోవ డానికి ప్రయత్నించాలి. నేటి కాలంలో అరబి భాషను నేర్చుకో వడం కొరకు చాలా సులువైన మార్గాలు వెలుగులోకి వచ్చాయి. ఖుర్ఆన్ మజీద్ పారాయణం చేయడం ప్రతి ముసల్మానుడి కర్తవ్యం. అలాంటప్పుడు అరబి భాషను నేర్చుకోకుండా, జీవితమంతయు ఆంగ్లం మరియు ఇతర ఇతర భాషలను నేర్చుకుంటున్నచో దాని అర్థమేమిటి?. కాని ఇక్కడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, ఇప్పుడున్నటు వంటి ప్రభుత్వం ఒక జాతిరూప ప్రభుత్వంగా ఏర్పడింది. కావున అట్టి జాతీయ ప్రభుత్వపు భాష కూడ జాతీయభాషగానే గుర్తింపు పొందు తుంది. కావున మీరు మీ భావాలను, ఆలోచనలను పూర్తి స్థాయిలో ప్రభుత్వానికి తెలియజేయడం కోసం ఆంగ్ల భాషను నేర్చుకోండి, ఆపై మీరు ప్రభుత్వంతో ప్రయోజనం పొందండి, ప్రభుత్వానికి మీరు సహకారాన్ని అందించండి.

దైవాదేశమే లేనిదే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కల్గదు. దైవ సందేశహరులకు కూడ ఇబ్బందులు ఎదురైనాయి. కాని అవి ప్రేమారూపంను దాల్చి ఉంటాయి. వాటిలో ఒక విధమైన బోధనలు దాగి ఉంటాయి. ఆ కష్టకాలంలో దైవ ప్రవక్తలను అనుసరించు పవిత్ర అనుచర వర్గం తమ ఆచరణ, నడవడికల ద్వారా ఆ బోధనలను తెలియపరుస్తుంటారు. కాని కొందరికి దరిద్రం పట్టుకుంటుంది. అది వారు చేసుకున్న కృతాపరాధ ఫలితమే. మన్‌య్యఅమల్ మిస్ఖాల జర్రతిన్ షర్రయ్యరహు (జిల్‌జాల్:9) కావున మానవుడు ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చేసుకుంటు ఉండాలి. అంతేగాక దుష్కార్యములు హద్దులు మీరకుండా చూసుకుంటూ ఉండాలి. లేనిచో దేవుని ఆక్రోషానికి బలైపోతారు.

దేవుడు ఎవరిపైనైన తన అనుగ్రహాన్ని కురిపించదల చినచో సాధారణముగా ప్రజల హృదయాలలో అతనిపట్ల ప్రేమా భిమానాలను కల్గిస్తుంటాడు. కాని ఎప్పుడైతే మానవుడు తన దుష్కార్యములలో హద్దులు మీరుతాడో అప్పుడే ఆకాశంపై అతనికి వ్యతిరేక గాలులు వీచును, ఆపై అల్లాహ్ తాలా అభిష్టము మేరకు ప్రజల హృదయాలు కఠినముగా మారును. అప్పుడు వెంటనే ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపం చెందుతూ దేవుని సన్నిధిలో మోకరిల్లుచూ ఆభయమును కోరుకున్నచో లోలోననే మరల కనికరం పుట్టకొచ్చును. ప్రజల హృదయాలలో అతని పట్ల ప్రేమాభిమానపు భీజం వేయబడుననే విషయం ఎవరికి తెలియదు. మొత్తానికి ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపంలు వ్యర్థం కానటువంటి ఔషదాలు. (మల్ఫూజాత్ సం। 1, పుట 270).

మానవులు విధించే శిక్షలు శరీరాన్ని ప్రభావితం చేస్తాయి కాని మనస్సును చలింపజేయలేవు.....కాని అల్లాహ్ తాలా హృదయాలపై ఆధిక్యత గలవాడు. కావున అతని శిక్షలు కేవలం శరీరాన్నే కాకుండా మనస్సును కూడ చలింపజేస్తుంటాయి. ఈ విధముగా మనస్సును పవిత్రం చేయడం జరుగుతుంది.

وَلَوْ اَنَّ لِكُلِّ نَفْسٍ ظَلَمَتْ مَا فِي
الْاَرْضِ لَافْتَدَتْ بِهٖ ۗ وَاَسَرُّوا النَّدَامَةَ لَمَّا
رَاَوُا الْعَذَابَ ۚ وَقُضِيَ بَيْنَهُمْ بِالْقِسْطِ وَهُمْ
لَا يُظْلَمُوْنَ

యూనూస్ అధ్యాయానికి చెందిన 55వ సూక్తిని విశ్లేషిస్తూ సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు ఇలా తెల్పుచున్నారు: మానవుని స్వభావం ఎలాంటిదనగా, అది శిక్షను రెండు రకాలుగా ప్రభావితం చేసుకుంటుంది. అనగా శిక్షించడం వలన కొందరు వ్యక్తులు అహంను ప్రదర్శిస్తూ ఎదుర్కొనుటకు ప్రయత్ని స్తుంటారు, మరికొందరు క్రుంగిపోతారు. కాని అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. మేము విధించే శిక్షలు అనుమా నస్పదముగా ఉండవు. అది తప్పకుండా తన ప్రభావనం చూపిస్తుంది. మేము విధించే శిక్షలకు ఎంతటి వారలైన తట్టుకోలేక పెడబొబ్బలు పెడుతుంటారు. ఎవరిలో కూడ అహం మిగిలి ఉండదు. అందుకు కారణం ఏమిటనగా, మానవులు విధించే శిక్షలు శరీరాన్ని ప్రభావితం చేస్తాయి కాని మనస్సును చలింపజేయలేవు. కేవలం పిరికి వారు మాత్రమే తమ బలహీన స్వభావం వలన భయభ్రాంతులకు గురవుతుంటారు. కాని అల్లాహ్ తాలా హృదయాలపై ఆధిక్యత గలవాడు. కావున అతని శిక్షలు కేవలం శరీరాన్నే కాకుండా మనస్సును కూడ చలింపజేస్తుంటాయి. ఈ విధముగా మనస్సును పవిత్రం చేయడం జరుగుతుంది. అందుకే అల్లాహ్ తాలా "మేము విధించే శిక్షలు హృదయాన్ని కూడ చలింపజేయునట్లు ఉంటాయని, అందుకే ఎవరినైతే శిక్షించడం జరుగుతుందో వారు అన్ని రకాల త్యాగాలను సమర్పించుకొని తమను తాము కాపాడుకొనుటకు సిద్ధముగా ఉంటారని" తెలిపాడు. బాహ్యా కారణాలు కూడ దైవశిక్షపట్ల భయభ్రాంతులకు గురి చేయును. దేవుడు ఎల్లప్పుడు సందర్భాను కూలముగానే శిక్షించును. అందువలనే అతని మనస్సు ఆ శిక్షకు ప్రభావిత మవుతుంది. మానవులు విధించే శిక్షలలో తప్పిదాలు ఉంటాయి. కావున వారికి విధించే శిక్ష దౌర్జన్య పూరితమని వారు భావించి నప్పుడు వారి మనస్సులు ఎదురించడానికి సిద్ధపడుతాయి.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

اَللّٰهُمَّ اِنِّيْ اَسْتَخِيْرُكَ بِعِلْمِكَ وَاَسْتَقْدِرُكَ
بِقُدْرَتِكَ وَاَسْاَلُكَ مِنْ فَضْلِكَ الْعَظِيْمِ
فَاِنَّكَ تَقْدِرُ وَلَا اَقْدِرُ وَتَعْلَمُ وَلَا اَعْلَمُ
وَاَنْتَ عَلَّامُ الْغُيُوْبِ اَللّٰهُمَّ اِنْ كُنْتَ
تَعْلَمُ اَنَّ هٰذَا الْاَمْرَ خَيْرٌ لِّيْ فِيْ دِيْنِيْ وَمَعَاشِيْ
وَعَاقِبَةِ اَمْرِيْ (اَوْقَالَ عَاجِلِ اَمْرِيْ وَآجِلِهٖ)
فَاقْدُرْهُ لِيْ وَيَسِّرْهُ لِيْ ثُمَّ بَارِكْ لِيْ فِيْهِ وَاِنْ
كُنْتَ تَعْلَمُ اَنَّ هٰذَا الْاَمْرَ شَرٌّ لِّيْ فِيْ دِيْنِيْ
وَمَعَاشِيْ وَعَاقِبَةِ اَمْرِيْ (اَوْقَالَ فِيْ عَاجِلِ
اَمْرِيْ وَآجِلِهٖ) فَاصْرِفْهُ عَنِّيْ وَاصْرِفْنِيْ عَنْهُ
وَاقْدُرْ لِيَ الْخَيْرَ حَيْثُ كَانَ ثُمَّ اَرْضِنِيْ بِهٖ قَالَ
وَيُسَمِّيْ حَاجَتَهٗ

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ విజ్ఞానం మేరకు శ్రేష్టతను కోరుకుం టున్నాను. నీ శక్తి సామార్థ్యముల నుండి బలాన్ని కోరుకుంటున్నాను. నీ గొప్ప గొప్ప అనుగ్రహాలను నుండి అనుగ్రహాన్ని కోరుకుం టున్నాను. నీవు శక్తిమంతుడవు, నేను బలహీ నుడను. నీవు సర్వజ్ఞుడవు, నేను అజ్ఞానిని. గోప్యమైన విషయాలను కూడ నీవు ఎరుగు దువు. ఓ నా అల్లాహ్! ఒకవేళ నేను , చేపట్టిన ఈ పని నా కొరకు, నాధర్మమునకు, నా ఉ పాదికి, నా వృత్తికి లాభదాయకమైనచో (లేదా ఈ సమయంలోగాని, భవిష్యత్తులో గాని ప్రయోజ నకరమైనచో) నీవే ఆ పనిని విజయవంతము చేయుము, నా కొరకు సులువుగా చేయుము, ఆ పనిలో నాకు శు భములను కల్గించుము, ఒకవేళ ఆ పని నాకు గాని, నా ధర్మమునకు గాని, నా ఉపాదికి గాని, నా వృత్తి రీత్య నష్టమును కల్గించున దైనచో (నేడు లేదా భవిష్యత్తులో నష్టాన్ని కల్గించునదైనచో ) దానిని నా నుండి దూరము చేయుము, ఎక్కడైతే నాకు శ్రేయస్సుకరమో అక్కడే నాకు అనుగ్రహించుము, ఆపై నాకు సంతృప్తిని కల్గించుము. కథకుడు ఇలా తెల్పినాడు: హుజూర్ (స) ఇలా తెల్పినారు: దుఆ చేయుచున్నప్పుడు తలపెట్టునట్టి పని పేరును కూడ ఉచ్చరించగలరు. (సహి బుఖారి, సంపుటి 2, కితాబు త్తహజ్జుద్).


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు నేను అహ్మదియ్య జమాఅత్‌కు చాలా కాలంగా సేవలందించిన గౌ॥ చౌద్రి హమీదుల్లాహ్ గారిని గూర్చి మీ ముందు ప్రస్తావించదలిచాను. ఫిబ్రవరి 7వ తేదిన తాహిర్ హార్ట్ ఇన్‌స్టుట్యూట్‌లో 87 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

గౌ॥ చౌద్రీ గారి తండ్రి పేరు బాబు ముహమ్మద్ భక్ష్ కాగా, తల్లి పేరు ఆయిషా బి బి సాహెబా. వీరు బెహ్ర నగరానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గ్రామీణ ప్రాంతానికి చెందినవారు. చౌద్రీ గారు 1934 సం॥లో ఖాదియాన్ జన్మించారు. వీరి జన్మించుటకు 5 సంవత్సరాల పూర్వము వీరి తండ్రి గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు.

చౌద్రీ గారు ప్రాథిమిక విద్యాభ్యాసం ఖాదియాన్‌లో అభ్యసించారు. వీరు 8వ తరగతిలో చదువు చుండగా 1946వ సం॥లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు జీవిత అంకితం కోసం పిలుపునిచ్చారు. ఆ పిలుపును స్వాగతిస్తూ చౌద్రీ ధార్మిక సేవ కోసం తమ జీవితాన్ని అంకితం చేశారు.

1960లో సర్గోదాకు చెందిన అబ్దుల్ జబ్బార్ ఖనం గారి కుమార్తే అయినా రజియా ఖనం గారితో వివాహం జరిగింది. 1974 వరకు తాలిముల్ ఇస్లాం కాలేజ్ రబ్వాలోనే వీరు సేవలందిస్తు వచ్చారు. 1982లో ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు వీరిని వకీలుల్ ఆలా తహ్‌రీకే జదీద్‌గా నియమించారు. ఆ పదవితో పాటు కొంత కాలం వరకు వీరు ఎడిషినల్ సదర్ మజ్లిస్ తహ్‌రీకే జదీద్‌గా కూడ కొనసాగారు. మరల 1989లో జూబ్లీ సంవత్సరం అయినందున మరల వారు సదర్ మజ్లిస్ తహ్‌రీకే జదీద్‌గా కూడ కొనసాగారు.

మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య రబ్వా మరియు మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియాలోని వివిధ శాఖలలో కూడ సేవలందించు భాగ్యమును పొందారు. ఆ తరువాత 1969 నుండి 1973 వరకు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియాగా కొనసాగారు. 1982 నుండి 1999 వరకు సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్‌గా సేవలందించు భాగ్యమును పొందారు.

ఏప్రిల్ 2003లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా మృతి చెందిన సమయంలో ఖిలాఫత్ కమిటి ఎన్నికల విభాగానికి అధ్యక్షతను వహించు భాగ్యమును పొందారు. వకీలే ఆలా స్థాయిలో వారు ఆఫ్రికా, యూరప్‌లతో పాటు అనేక ఇతర దేశాలను పర్యటించారు. 1977లో వారిని జల్సా సాలాన అధికారిగానే కాకుండా జియాఫత్ శాఖకు నాజిర్‌గా కూడ నియమించారు. 1977 నుండి 1987 వరకు నాజిర్ జియాఫత్‌గా సేవలందించారు.

వారి జ్ఞాపకార్థముగా వారి శ్రీమతి రజియా ఖానంతో పాటు వారి ఒక కుమారుడు మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి కుమారుడు రషీదుల్లాహ్ గారు కెనడాలో నివసిస్తున్నారు. వారి ఒక కుమార్తే లండన్‌కు చెందిన జహీర్ హయాత్ గారి భార్యగా లండన్‌లోనే ఉన్నారు. మరో కుమార్తే రజియా హమీద్ స్వీడన్‌కు చెందిన కమాల్ యూసూఫ్ గారి కోడులుగా ఉన్నారు.

వారు తహజ్జుద్‌సల్పేవారు, ఐదు పూటల నమాజ్‌లను వారు క్రమం తప్పకుండా సామూహికముగా మస్జిద్‌లలో లేదా కార్యాలయాలలో సల్పేవారు. అనారోగ్యముగా ఉన్నప్పుడు మాత్రమే ఇంట్లో సల్పేవారు. నమాజ్‌ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేవారు. చివరి క్షణాల వరకు నమాజ్‌లను సమయాను కూలముగా, పూర్తిగా చదువేవారు.

వారింటికి ఎవరైనా వచ్చినచో స్వయంగా అతిథి మర్యాదలు చేసేవారు. తమ క్రింది సిబ్బందికి ఇంట్లో వున్నదేమైనా సంకోచించకుండా అందించేవారు. చిన్న చిన్న విషయములలో సైతం చాలా జాగ్రత్తగా వ్యవహరించేవారు. ఏదేని నివేదికను, ఉత్తరమును చదవనిదే సంతకము చేసేవారు కాదు. సమయ పాలన పాటించేవారు. ప్రతి పనిని నిర్ణీత సమయములో చేసే అలవాటు ఎంతగా వుండెననగా సమయముపై వారు అధికారము చెలాయించేవారు. దానిని ఇష్టమున్న రీతిలో మరల్చుకునేవారు.

అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి వలె ఖిలాఫత్ గట్టి సహాయకులను అందించుగాక!, పరిస్థితుల గురించి కూడ దుఆ చేయండి. పాకిస్తాన్ పరిస్థితులను అల్లాహ్ తఆలా త్వరగా మార్చుగాక! అక్కడ స్వేచ్ఛగా అహ్మదీయులు తమ జీవితము గడుపుటకు అనుగ్రహించుగాక!.

నేను చెప్పదలచిన రెండవ ముఖ్య విషయమేమనగా ప్రపంచములో కరోనా మహమ్మారి వ్యాపించినది. ఇంగ్లాండ్‌లో, అమెరికాలో, పాకిస్తాన్‌లో లేదా ఇతర దేశములో అహ్మదీయులు ఇందుకోసం తీసుకోవలసిన జాగ్రతలను కూడ సరిగా తీసుకోవడం లేదు. మొత్తం జాగ్రత్తలు పాటించవలెను. మాస్క్ మొదలగు వాటిని ధరించవలెను. అల్లాహ్ తఆలా త్వరగా ఈ మహమ్మారిని దూరము చేయుగాక! వ్యాధికి గురైన అహ్మదీయులకు అల్లాహ్ తఆలా త్వరగా స్వస్తత ప్రసాదించుగాక! అనారోగ్యముతో బాధపడుతున్న ఇతర ప్రజలకు కూడ స్వస్థత కలిగించుగాక!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 12 ఫిబ్రవరి 2021, (12 తబ్లీఘ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఈ రోజు నేను అహ్మదియ్య జమాఅత్‌కు చాలా కాలంగా సేవలందించిన గౌ॥ చౌద్రి హమీదుల్లాహ్ గారిని గూర్చి మీ ముందు ప్రస్తావించదలిచాను. వీరు కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. వీరు తహరీకే జదీద్ పాకిస్తాన్‌కు వకీలుల్ ఆలాగా, తహరీకే జదీద్ అంజుమన్ అహ్మదియ్యకు అధ్యక్షులుగా కొనసాగుచున్నారు. చాలా సంవత్సరాలుగా జల్సా సాలాన ఉన్నతాధికారిగా అనేక బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 7వ తేదిన తాహిర్ హార్ట్ ఇన్‌స్టుట్యూట్‌లో 87 సంవత్సరాల వయస్సులో వీరు మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

గౌ॥ చౌద్రీ గారి తండ్రి పేరు బాబు ముహమ్మద్ భక్ష్ కాగా, తల్లి పేరు ఆయిషా బి బి సాహెబా. వీరు బెహ్ర నగరానికి చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గ్రామీణ ప్రాంతానికి చెందినవారు. చౌద్రీ గారు 1934 సం॥లో ఖాదియాన్ జన్మించారు. వీరి జన్మించుటకు 5 సంవత్సరాల పూర్వము వీరి తండ్రి గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. వీరి తండ్రిగారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన విశ్వాస ఘటనను ఈ విధముగా తెలిపారు: నేను దేవుని సాక్షిగా ప్రమాణం చేసి ఈ స్వప్నాన్ని వ్రాస్తున్నాను. ఆ స్వప్నాన్ని గూర్చి వారు తెల్పిన వివరములు ఇలా ఉన్నాయి. బంగ్లా బకూకు చెందిన సర్గోదాలో నేను ఉన్నాను. వీరు నీటి పారుదల శాఖలో పనిచేసేవారు. కావున బంగ్లాలో ఉండేవారు. బంగ్లా బకూలో అక్టోబర్ 1929వ సం॥ రాత్రి రెండు గంటల సమయంలో ఒక స్వప్నదృశ్యాన్ని చూశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారు. వీరు శాఖ పరంగా పర్యటనలు చేసేవారు. కావున ఆ రోజు రాత్రి వీరు అక్కడ బస చేశారు. మొత్తానికి వారిట్లు తెల్పినారు: నేను స్వప్నంలో ఈ దృశ్యాన్ని చూశాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చారు. ఒక ముసల్లపై కూర్చొని ఉన్నారు. తొడలపై రెండు చేతులను పెట్టి, వ్రేళ్ళతో తస్బీ చేస్తున్నట్లుగా కూర్చున్నారు. హుజూర్ (స) ముఖము తూర్పు దిశ వైపు ఉన్నది. ఆపై నాతో " నీవు కూర్చున్న కుర్చీ కాళ్ళు ఊగుతున్నాయి " అని అన్నారు. అందుకు నేను వెంటనే లేచి చూడగా ఒక కాళు ఊగుచున్నట్లు కనిపించింది. అప్పుడు నేను "ఈ సేవకుడి ప్రాణాలను కాపాడినందుకు కృతజ్ఞతలు తెల్పుచూన్నాను, ఒకవేళ ముందుకు గాని, వెనుకకు గాని పడిపోయినచో నా తల పగిలిపోయేది " అని విన్నవించుకున్నాను. కొద్ది సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన చేతిలో ఒక క్రొత్త కార్యాలయపు కుర్చీ కనిపించినది. ఆ కుర్చీ చేతులు ముందుకు వచ్చి ఉన్నాయి. దానిని చూపిస్తూ హుజూర్ (స) " ఆ కుర్చీలో కూర్చొనుము, ఇది అహ్మదియ్యత్ కుర్చీ" అని తెలిపారు. అనగా ఆధారములతో కూడినది, స్వచ్ఛమైన ఇస్లాం అని అర్థం. అంతలోనే నేను మేల్కొన్నాను. ఇది చౌద్రీగారి తండ్రి అహ్మదియ్యత్‌ను స్వీకరించు సందర్భపు ఘటన.

(బషారతే రహ్మానియా పుట 157)

చౌద్రీ గారు ప్రాథిమిక విద్యాభ్యాసం ఖాదియాన్‌లో అభ్యసించారు. వీరు 8వ తరగతిలో చదువు చుండగా 1946వ సం॥లో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు జీవిత అంకితం కోసం పిలుపునిచ్చారు. ఆ పిలుపును స్వాగతిస్తూ చౌద్రీ గారి తల్లి చౌద్రీ గారిని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు సన్నిధికి తీసుకవెళ్ళి, హుజూర్ (రజి)తో " హుజూర్ ఇతడు నా కుమారుడు, ఇతనిని నేను ధార్మిక సేవ కోసం అంకితం చేస్తున్నాను అని " విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (రజి) గారు అలా అయినచో ఈ బాలుడికి పై చదువులు చదువించండి అని వారికి సూచించారు. 1949లో చౌద్రీగారు 10వ తరగతి ఉత్తీర్ణులైనారు. ఆ తరువాత వకాలత్ దీవాన్ రబ్వా ఆదేశాల మేరకు ఇంటర్వ్యూ కొరకు రబ్వాకు వచ్చారు. వ్రాత పరీక్షల తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు తాలా అన్‌హు స్వయముగా చౌద్రీ గారిని ఇంటర్వ్యూ చేశారు. ఆ సమయంలోనే నాజిరాన్‌ల సమావేశం జరుగుచున్నది. అంజుమన్ అహ్మదియ్య సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని కూర్చొని ఉన్నారు. కావున హుజూర్ రజి చౌద్రీ గారిని అక్కడికే పిలిపించారు. వారితో పాటు మరో ముగ్గురు నలుగురు యువకులు ఉన్నారు. ఆ సమయంలో చౌద్రీ హమీదుల్లాహ్ గారు, ముస్లేహ్ ఉద్దీన్ గారు, సమీఉల్లాహ్ గారు ఉన్నారు. మొత్తానికి ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు ఇంటర్వ్యూ తీసుకున్నారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి ఆదేశాల మేరకు విద్యాభ్యాసం కొనసాగించారు. అలా వారు పాఠశాల మరియు విశ్వవిద్యాలయ విద్యనభ్యసించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజిఆదేశం మేరకు బి ఎస్ సి పూర్తి చేశారు. బి ఎస్ సీ లో రాష్ట్రములోనే రెండవ స్థానాన్ని పొందారు. ఆ

తరువాత వారు పంజాబ్ విశ్వవిద్యాలయం లాహోర్ నుండి ఫస్ట్ డివిజన్‌లో ఎం.ఏ గణితంను పూర్తి చేశారు. 1955లో తాలిముల్ ఇస్లాం కాలేజిలో ఉపాధ్యాయులుగా నియమితులైనారు. ఆ తరువాత రాష్ట్ర గణితశాస్త్రపు శాఖకు అధికారిగా కొనసాగారు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 10, పుట 104-120)

ఆ తరువాత 1960లో సర్గోదాకు చెందిన అబ్దుల్ జబ్బార్ ఖనం గారి కుమార్తే అయినా రజియా ఖనం గారితో వివాహం జరిగింది. 1974 వరకు తాలిముల్ ఇస్లాం కాలేజ్ రబ్వాలోనే వీరు సేవలందిస్తు వచ్చారు. కాలేజ్‌ను ప్రభుత్వ కాలేజ్‌గా ప్రకటించిన తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ ఆదేశానుసారం కాలేజ్ నుండి తప్పుకున్నారు. ఎందుకనగా వీరు జీవిత సమర్పితులు పైగా కాలేజ్ ప్రభుత్వపరమైనది. కావున ఒక ప్రభుత్వ శాఖలో జీవిత సమర్పితుడు పని చేయడం సబబు కాదు. అందరిని కాకుండా ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు కొందరిని మాత్రమే ఆ కాలేజ్‌లోనే కొనసాగమని ఆదేశించారు, మరి కొందరిని మాత్రం జమాఅత్‌కు సేవ చేయడం కోసం కాలేజ్‌ను వీడమని ఆదేశించారు. మొత్తానికి వారు కాలేజ్‌ను వీడిన తరువాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు వారిని నాజిర్ జియాఫత్‌గా నియమించారు. ఆ తరువాత 1982లో ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు వీరిని వకీలుల్ ఆలా తహ్‌రీకే జదీద్‌గా నియమించారు. ఆ పదవితో పాటు కొంత కాలం వరకు వీరు ఎడిషినల్ సదర్ మజ్లిస్ తహ్‌రీకే జదీద్‌గా కూడ కొనసాగారు. మరల 1989లో జూబ్లీ సంవత్సరం అయినందున మరల వారు సదర్ మజ్లిస్ తహ్‌రీకే జదీద్‌గా కూడ కొనసాగారు. అలా వారు వారి తుది శ్వాస వరకు ఆ బాధ్యతను నెరవేర్చుతూ వచ్చారు. ఇవియే గాకుండా 1986 నుండి చివరి వరకు ఎడిషనల్ నాజిర్ ఆలాగా కూడ కొనసాగారు. సింద్ ప్రాంతంలో నేలకొన్నపరిస్థితుల దృష్ట్యా అక్కడి పర్యవేక్షణ అధికారిగా కూడ కొనసాగారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ కాలంలో రబ్వాకు స్థానిక అమీర్‌గా సేవలందించు భాగ్యం కూడ వారికి దక్కినది. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 28, పుట 112, 335)

మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య రబ్వా మరియు మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియాలోని వివిధ శాఖలలో కూడ సేవలందించు భాగ్యమును పొందారు. ఆ తరువాత 1969 నుండి 1973 వరకు సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియాగా కొనసాగారు. ఆ కాలంలో ప్రపంచం మొత్తం మీద ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజ్ ఒక్కటే ఉండేది. మర్కజ్ నుండే పరిపాలన వ్యవహారములను పర్యవేక్షించేవారు. ప్రతి దేశంలో వేరు వేరుగా సదర్ మజ్లిస్‌లు ఉండేవారు కాదు.

1969లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ వారిని సదర్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజియగా నియమించిన సందర్భములో హుజూర్ రహ్మ చాలా ముఖ్యమైన హితోపదేశాలు చేశారు. కొన్ని హితోపదేశాలు చాలా పెద్దవిగా ఉన్నవి. అయినా కూడ నేను వాటిలో నుండి కొన్నింటిని మీ ముందు చదివి వినిపించెదను. ఇవి చాలా ఆవశ్యకమైన హితోపదేశములు. ఇవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి శారీరక మరియు ఆధ్యాత్మిక వారసులకు అదే విధముగా జమాఅత్‌కు సేవలందించు ఇతర అనేకులకు ఈ హితోపదేశాలు చాలా ముఖ్యమైనవి. వీటిని తప్పకుండా ఆచరించుటకు ప్రయత్నించాలి. అనుసరించుటకు కూడ ప్రయత్నించాలి. మనం ఇందుకు అనుగుణముగా నడుచుకుంటున్నామా? లేదా ? అని ఆలోచించుకోవలెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ ఇలా తెల్పినారు: ‘‘సదర్‌గా ఎన్నుకోబడుచున్న నవయువకుల కోసం కూడ దుఆ చేయవలెను. ఈ పదవి నుండి విరమణ పొందుతున్న స్వచ్ఛమైన యువకుల కొరకు కూడ దుఆలు చేయవలెను. అల్లాహ్ తాలా వారి ప్రయత్నములకు స్వీకరించుగాకా!, బాధ్యతలు చేపట్టువారు కూడ అల్లాహ్ తాలా సహాయ సహకారములతో తమ ముందు వారి కంటే ఎక్కువ సేవలందించు భాగ్యమును పొందుదురు గాకా!.” మరల ఇలా అన్నారు: “మనం ఒకే చోట నిలబడలేము. మనలోని ప్రతి వ్యక్తి తమకు అప్పగించిన బాధ్యతను నెరవేర్చు విషయంలో తమ పూర్వికుల కంటే ఎక్కువగా కృషి చేయుటకు ప్రయత్నించవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన జమాఅత్ ప్రతిరోజు వ్యాప్తి చెందుతున్నది, అభివృద్ధి చెందుతున్నది. జమాఅత్ పనులు కూడ పెరుగుచున్నాయి. బాధ్యతలు పెరుగుచున్నాయి. మొత్తానికి నేను తెల్పునదేమనగా సదర్ మజ్లిస్ బాధ్యతలను చేపట్టువారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి రక్త సంబంధీకులు కాకపోయినను ” (చౌద్రీ గారి కంటే ముందు బహుశా మిర్జా తాహిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ సదర్‌గా కొనసాగారు. వీరు మాత్రం హుజూర్ (అ)కు రక్త సంబంధీకులే. మొత్తానికి వారు ఇలా తెల్పినారు రక్త సంబంధీకులు కాదు, కుటుంబ సభ్యులు కాదు) “కాని ఆధ్యాత్మిక అనుబంధం వలన ప్రతి ఒక్కరు తమ కృషి, పట్టుదల, దుఆలు , వినయ విధేయతల వలన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆధ్యాత్మిక వారసులగుటకు అర్హులే. స్వచ్ఛమైన, నిజమైన కుమారుడిగా పరివర్తనం చెందవలెను. చాలా మంది రక్త సంబంధీకుల కంటే ఎక్కువ ప్రగతిని సాధిస్తారు. నిజానికి వారు ఆధ్యాత్మిక కుమారులు అనబడుతారు. రక్త సంబంధం కేవలం ఒక ప్రాపంచిక అనుబంధముగానే నిలుస్తుంది. ధార్మికములో, ఆధ్యాత్మికతలో రక్త సంబంధానికి ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమ సంతానంతో ఉన్న అనుబంధం కూడ వాస్తవానికి ఆధ్యాత్మికపరమైన అనుబంధమే.” హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తమ సంతానంతో ఉన్న అనుబంధం కేవలం ఆధ్యాత్మిక పరమైన అనుబంధమే అనే విషయాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం రక్త సంబంధీకులు, బంధువులు, వారసులు అందరు గుర్తుంచుకోవాలి.“అందుకే ప్రవక్తలు ఇతరులకు వారసులు కారు, ఇతరులకు వారసత్వంగా దేనిని విడిచి వెళ్ళరు. ( ప్రవక్తలు ఎవరికి కూడ వారసులు కారు, వారి సంతానానికి వారసత్వంగా దేనిని విడిచి వెళ్ళరు.) ఎందుకనగా వారసత్వం రక్త సంబంధంపై ఆధారపడి ఉంటుంది. అందుకే దానిని రద్దు చేయడం జరిగింది. కాని ఆధ్యాత్మిక పరమైన అనుగ్రహాలను, శుభములను చూసినచో అదే వాస్తవికతను, అదే సత్యతను, అదే విజ్ఞతను కల్గి ఉంటుంది. వారు అల్లాహ్ తాలా ఆదేశాలను అతని ఆకాంక్ష, కోరిక మేరకు పాటించినవారే ఒక వ్యక్తికి ఆధ్యాత్మిక పరమైన వారసులు అనబడుతారు. ఇదే సరైన అర్థం. ప్రతి వ్యక్తి తమ స్వచ్ఛతకు, త్యాగ స్ఫూర్తికి అనుగుణముగా ప్రతిఫలమును పొందుతాడు. అప్పుడే ఒక ఆధ్యాత్మిక వ్యక్తి యొక్క ఆధ్యాత్మిక వారసులు అని వారు అనబడుతారు. అలాంటి వారికి రక్త సంబంధీకులని ప్రత్యేకముగా ఎవరు ఉండరు.

నిజానికి కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆధ్యాత్మిక కుమారులే వారి (అ)అసలైన వారసులు. ఈ కారణం చేతనే వారు (అ) తమ కన్న కుమారులను గూర్చి ఇలా అన్నారు: అల్లాహ్ తాలా నా దుఆలను ఆలకించాడు. వారిని ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారిగా తీర్చిదిద్దాడు. ఒకవేళ కేవలం కన్న కుమారులైనందుకు ఏదైన ప్రత్యేక ఉన్నచో వారు (అ)కి ఎలాంటి దుఆలు చేయవలసిన అవసరం ఉండేది కాదు. ఆయా దుఆలు ఆమోదం పొందవలసిన అవసరం ఉండేదికాదు. కావున ముఖ్యమైన విషయమేమనగా,శారీక అనుబంధము లేకపోయినప్పటికి ఆధ్యాత్మిక పరమైన అనుబంధాన్ని పటిష్టపర్చుకోవాలి. అందుకే సంతానం కల్గడంను గొప్పగా భావించుకునేవారు కూడ ఈ విషయంలో పొరబడుచున్నారు. హుజూర్ (స) గారి సంతానమనే కారణంతోనే ముసల్మానులలో కొందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సంతానం పట్ల శత్రుత్వంను పెంచుకున్నారు. హుజూర్ (స) సంతానమైనందుకే వారికి అంతగా గౌరవ మర్యాధలు దక్కుచున్నాయని వారు భావించసాగారు. వాస్తవానికి ఇది వారి తప్పుడు ఆలోచన. ఒకవేళ ఎవరైన కేవలం వారసత్వం వలన వారికి గౌరవ మర్యాధలు ఇచ్చినచో అది కూడ వారి మూర్ఖత్వమే అవుతుంది.” (అలా మన ముందుకు రెండు విషయాలు వచ్చాయి. అనగా ప్రవక్తల వారసులు అనే కారణంతో వారి పట్ల శత్రుత్వంను పెంచుకోవడం తప్పే అనబడుతుంది, అదే విధముగా ప్రవక్తల వారసులు అనే కారణంతో వారికి గౌరవ మర్యాధలు ఇవ్వడం కూడ తప్పే అనబడుతుంది.) మరల ఇలా అన్నారు: “ అలాంటి వారిలో ఆధ్యాత్మిక ఉండదు, విజ్ఞత ఉండదు. ” (అలా ఆలోచించేవారికి) నిజమైన వారసత్వమనేది కేవలం ఆధ్యాత్మిక వారసత్వమే. ఒకవేళ ప్రవక్తల కుమారులలో ఈ ఆధ్యాత్మికత పటిష్టముగా ఉండి, వారిలో త్యాగ స్ఫూర్తి, అంకిత భావం, నిస్వార్థభావనలు ఉన్నచో అల్లాహ్ తాలా వారికి తన వైపు నుండి ఉత్తమ ప్రతిఫలమును అనుగ్రహిస్తాడు. ఆపై తమ ప్రీతితో, సాన్నిహిత్యంతో సత్కరిస్తాడు.” (కన్న కుమారులలో ఆధ్యాత్మిక అధికముగా ఉన్నచో, ప్రవక్త ఆధ్యాత్మిక అనుగ్రహాలను పొందుచున్నచో అలాంటి వారికి అల్లాహ్ తాలా అనుగ్రహం లభిస్తుంది, అంతేగాకా తన సాన్నిహిత్యం, ప్రీతి పాత్రులతో సత్కరిస్తుంటాడు.) ఒకవేళ ఎవరైన ప్రవక్తల వారసులు కాకపోయినను ,వారి ఆధ్యాత్మికతతో ప్రభావితులై, తమను తాము ప్రపంచం ముందు నిజమైన వారసులుగా నిరూపించుకున్నచో వారిని గూర్చి కేవలం వారు కన్న కుమారులు కానందున వారు అల్లాహ్ తాలా దృష్టిలో గౌరవ ప్రదనీయులు కారని భావించడం కూడ తప్పే అవుతుంది.” (కావున కన్న కుమారులే కాకపోయినను వారు ఆధ్యాత్మిక కుమారులుగా తమను తాము నిరూపించుకొని వారి హక్కులను నెరవేర్చినచో వారు ఆస్థాయిని పొందినవారు అవుతారు. అయినా కూడ వారిని గూర్చి వారికి ఎలాంటి గౌరవ మర్యాధలు లభించవు అని భావించడం తప్పే అవుతుంది.)

మరల ఇలా తెలిపారు: పై రెండు ఆలోచనలు తప్పుడు భావనలే. అసలైనది సిరాతే ముస్తఖీమ్. అల్లాహ్ తాలా దృష్టిలో గౌరవ ప్రదమైన స్థానాన్ని పొందిన వ్యక్తులే సఫలీకృతులవుతారు. వారు తమ తమ సామార్థ్యములకు అనుగుణముగా దేవుని ధార్మిక కార్యకలాపాలను నిర్వహించు భాగ్యమును పొందుతారు. అలాంటి వారికి ప్రవక్తతో రక్త సంబంధం ఉన్నను, లేకపోయినను అల్లాహ్ తాలా వారి ప్రయత్నాలను ఆమోదిస్తాడు. కావున ప్రవక్త కుమారులైనందున వారు గొప్పవారని భావించు వారు కూడ తెలివితక్కువగా ఆలోచిస్తుంటారు. వారు ప్రవక్తల సంతానం కావున వారు ఉన్నతులు, వారు జన్మత: గౌరవ మర్యాధలను పొందారు అని భావించు వారు కూడ తప్పుడు స్థానంలోనే ఉన్నారు. ఇలా వారసులకు ఎలాంటి గౌరవ మర్యాధలు లభించవు. అదే విధముగా ప్రవక్తల వారసులు కాకపోయినందున వారికి గౌరవ మర్యాదలు లభించవు అని భావించడం కూడ సరికాదు. వారసులైనందున వారిని తప్పకుండా గౌరవించాలని భావించువారు కూడ తప్పిదముపైనే ఉన్నారు. వాస్తవమేమనగా, ఆధ్యాత్మిక అనుబంధమును కల్గియుండాలి. ధార్మికతను అలవర్చుకోవాలి. అల్లాహ్ తాలాతో వ్యక్తిగత అనుబంధాన్ని పెంచుకోవాలి, అల్లాహ్ తాలా కొరకు త్యాగస్ఫూర్తిని కల్గి యుండాలి. తాను ఒక మరణాన్ని స్వీకరించాలి. తనకంటూ ఎలాంటి ప్రత్యేకత లేదని భావించాలి. తనను తాను సమర్పించుకున్న తరువాత అల్లాహ్ తాలా నుండి ఒక నూతన మరియు పవిత్ర జీవితాన్ని పొందుటకు ప్రయత్నించాలి. ఇదే అసలైన అనుబంధం. ఇవి గాకుండా ఏ అనుబంధం కూడ అసలైన అనుబంధం అనిపించుకోదు.

మరల ఇలా తెలిపారు: మొత్తానికి అల్లాహ్ తాలా అనుగ్రహం వలన గత మూడు సంవత్సరాల వ్యవధిలో ఖుద్దాముల్ అహ్మదియ్య చాలా అభివృద్ధిని సాధించినది. కాని పర్వత శిఖరాగ్రాల వలే ఖుద్దాముల్ అహ్మదియ్యకు ఒకే శిఖరాగ్రము లక్ష్యము కాదు. కావున వారు ఒక స్థాయికి చేరుకొని ఇక మేము శిఖర స్థాయికి చేరుకున్నాము, మా పని పూర్తి అయిపోయినదని ఎన్నడు భావించకూడదు. ఇది ఒక పర్వత శిఖరాగ్రహాల వంటిది, దీని శిఖరాగ్రహాలు కనిపించవు. ఎందుకనగా ఈ పర్వతాలపై భూమ్యాకాశముల అధిపతి అయినా అల్లాహ్ ఉన్నాడు. మానవునికి, దేవుని మధ్య ఉన్నటు వంటి దూరం కూడ లేక్కలేనంతగా ఉన్నది. ఒక చోట మనం అలసిపోయి కూర్చోకూడదు, ఒకచోటకు చేరుకొని మేము సాధించవలసినది సాధించాము అని భ్రాంతి చెందకూడదు. అందుకే కృషి, పట్టుదలలోనే మన జీవితం, జీవిత పరమార్థం ఉన్నదని అర్థం చేసుకోవాలి. మన ముందు సాధించవలసిన అభివృద్ధి అమితముగా ఉన్నది. ఎన్నో ఎత్తుపల్లాలు ఉన్నాయి.

ఒకవేళ మనం ప్రయత్నించినచో, నిజానికి మనలో దేవుని ప్రేమాభిమానాలు, స్వచ్ఛత, అభిమానం, త్యాగస్ఫూర్తి ఉన్నచో అల్లాహ్ తాలా మనలను అనుగ్రహిస్తు పోతాడు. అలా అనుగ్రహం పొందడం వలన మానవుడు అల్లాహ్ తాలా యొక్క అనుగ్రహాన్ని ఇంకా అధికముగా పొందుతాడు. ఫలితముగా తన మనోవాంచనల నుండి ఇంకా దూరముగా ఉంటూ ఎలాంటి బాధలు లేకుండా ఉంటాడు.

(మష్అలే రాఅ, సంపుటి 2, పుట 212-214)

ఈ పదాలలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ చౌద్రి గారికి హితోపదేశం చేశారు. చౌద్రి గారి వలన నేడు మన వరకు కూడ ఈ పదాలు చేరుకున్నాయి. ప్రతి జీవిత సమర్పితుడు, ప్రతి సేవకుడు, కుటుంబానికి చెందిన ప్రతి ఒక్క వ్యక్తి ఈ పదాలను గ్రహిస్తూ అర్థం చేసుకున్నచో చౌద్రి గారి వలన ఈ సువర్ణ అక్షరాలను వినే అర్థం చేసుకునే భాగ్యం లభించినందుకు వారికి ఉన్నత స్థాయి లభించాలని దుఆ చేయగలుగుతారు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా గారు 1970లో ఖుద్దాముల్ అహ్మదియ్య మర్కజీయ ఇజ్తిమాలో ప్రసంగించుతూ చౌద్రి గారిని గూర్చి ఈ విధముగా తెలిపారు: నేను ఒక స్వచ్ఛమైన యువకునికి, వాస్తవానికి ఆ యువకునికి హజ్రత్ మసీహ్‌మౌవూద్ అలైహిస్సలాంతో ఎలాంటి రక్త సంబంధం లేనప్పటికి కేవలం ఆధ్యాత్మిక అనుబంధం పటిష్టముగా ఉన్నందున ఖుద్దాముల్ అహ్మదియ్య నాయకత్వంను అప్పగించాను. అల్లాహ్ తాలా వారికి సేవ చేయు భాగ్యంను కల్పించాడు. వారి ప్రయత్నాలలో శుభములను కల్పించాడు. మా దుఆలను కూడ ఆమోదించాడు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 26, పుట 214).

చౌద్రి గారు ఖుద్దాముల్ అహ్మదియ్య సధారత్ నుండి తమ సమయాన్ని పూర్తి చేసుకొని వీడుచున్నప్పుడు వారి కోసం ఏర్పాటు చేసిన వీడుకోలు సమావేశంలో వారికి ఇచ్చినటు వంటి ప్రశంస పత్రములో ఈ విధముగా వ్రాసి యున్నది. వారిని గూర్చి వ్రాసి యున్నదానిలో ఎలాంటి అనవసర పొగడ్తలు లేవు. అందులో ఈ విధముగా గలదు: నేటి ఈ ప్రత్యేక సమావేశం చౌద్రి గారి కొరకు ఏర్పాటు చేయబడింది. చౌద్రి హమీదుల్లాహ్ గారి నాలుగు సంవత్సరాల నాయకత్వం ఖుద్ధాముల్ అహ్మదియ్యలో ఒక ప్రత్యేకతను సంతరించుకున్నది. ఈ కాలంలో అంతర్జాతీయ్య ఖుద్దాముల్ అహ్మదియ తమ స్థితిలో, తమ కార్యదక్షత దృష్ట్యా, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రత్యేక మార్గదర్శకంలో ప్రతి శాఖలో ఒక నూతన ఒరవడితో ముందుకు దూసుకవెళ్ళింది. (ఇది ఖిలాపత్ సాలిసా కాలం నాటిది.) చౌద్రీ హమీదుల్లాహ్ గారు ఎంతో వినయ విధేయతతో, నిస్వార్థముగా, నిరంతరం కృషి చేస్తూ నవయువకులలో విధేయతస్ఫూర్తి మరియు అంకిత భావాన్ని, ఖిలాఫత్‌తో అనుబంధం వంటి అపురూపమైన లక్షణాలను మేల్కొల్పినారు. ఈ మేల్కొలుపు వారి భవిష్యత్తుకు సన్మార్గమును చూపును. ఇన్షా అల్లాహుల్ అజీజ్. వారి నాయకత్వపు కాలంలో సయ్యదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఆకాంక్ష మేరకు ఖుద్దాముల్ అహ్మదియ్యలోని ప్రతిశాఖ విశిష్ట అభివృద్ధిని సాధించినది. వారి నాయకత్వపు కాలంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు అమూల్యమైన ఉపదేశాలను మష్అలే రాహ్ పేరుతో పుస్తక రూపంలో ప్రచురించారు. అత్పాలుల్ అహ్మదియ్య కొరకు యాద్ రక్‌నేకి బాతేఁ అనే ఒక చిన్న పాఠికాంశమును ప్రచురించారు. మర్కజీ మజ్లిస్ కొరకు ఒక సాధారణమైన ఒక ప్రత్యేకమైన పటిష్టమైన ఆర్థిక వ్యవస్థను రూపొందించారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ గారి ప్రతి ఆదేశాన్ని , సూచనలను మనస్ఫూర్తిగా ఆచరించాలి, అదే విధముగా హుజూర్ గారి ఇతర ఉపదేశాలను కూడ అక్షర రూపంలో, భావ రూపంలో అనుసరించి ఆచరించుటకు అన్ని మార్గాలను ఎంచుకొనుటకు ప్రయత్నించాలి అనే విధానంపై ఎంతో ప్రేమాభిమానాలతో, కఠినముగా వ్యవహరించేవారు. నాయకత్వపు అరుదైన బాధ్యత స్వీకరించుటకు ముందు వారు అనేక సందర్భాలలో మజ్లిస్ కార్యవర్గ కమిటీలో సభ్యులుగా సేవలందించు భాగ్యమును కూడ పొందారు. (రిసాలా ఖాలిధ్, డిసంబర్ 1973, రబ్వా పుట 3-4).

ఆ వీడుకోలు సమావేశంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా పాల్గొన్నారు. హుజూర్ రహ్మహుల్లాహ్ తాలా కూడ ప్రసంగించారు. ఆ ప్రసంగంలోని కొంత భాగాన్ని మీ ముందు చదివి వినిపిస్తాను.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా ఈ విధముగా ప్రసంగించారు: వీడుకోలు పొందుతున్న వారికి అల్లాహ్ తాలా ఉత్తమ ప్రతిఫలములు నొసంగుగాకా!, పదవి చేపట్టు వారికి అల్లాహ్ తాలా ఉత్తమమైన మరియు ఆమోదిత సేవలందించు భాగ్యమును అందించు గాకా!. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య అనేక దశల నుండి ప్రయాణిస్తూ నేడు ప్రపంచం చూస్తున్న స్థాయికి చేరుకున్నది. దీని ఆరంభం ఒక చిన్నపాటి విత్తనంను పోలి ఉన్నప్పటికి , అది నేడు మాత్రం ఒక ఆరోగ్యవంతమైన , నిండు యవ్వనంతో కూడిన ఒక వృక్ష స్థాయికి ఆ విత్తనం చేరుకున్నది. ప్రతి నాయకుడు తన నాయకత్వ కాలంలో రెండు పనులు చేశాడు. కొందరు చాలా ఉత్తమముగా, మరి కొందరు మధ్యస్థముగా, మరి కొందరు తమ సమయాన్ని వెచ్చించారు. కొందరు కొన్ని విధానాలలో సేవలందించారు. మొత్తానికి ప్రతి నాయకుడు రెండు రకాలుగా సేవలందించారు. కొందరు నిర్ణయిత ప్రామాణికముగా సేవలందించుటకు ప్రయత్నించారు. మరొకరు రోజు రోజుకు పెరుగుచున్న అవసరాల దృష్ట్యా వాటిని తీర్చుటకు ప్రయత్నించారు. క్రొత్త క్రొత్త ఆవిష్కరణలు వెలుగుచూశాయి. నూతన అవసరాలు వెలుగు చూశాయి. వాటిని పూర్తి చేయుటకు ప్రయత్నించారు. ఒక వ్యవస్థను సజీవంగా కొనసాగించుటకు ఈ రెండు రకాల పనులను చేయవలసి వస్తుంది. మరల ఇలా తెలిపారు: మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య జీవితం ప్రళయకాలం వరకు వ్రాసి పెట్టియున్నది. ఎందుకనగా ఈ సంస్థ అనుబంధము హజ్రత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి మహ్దితో ముడిపడి యున్నది. ప్రళయకాలం వరకు ఈ జమాఅత్‌పై బాధ్యతలు మోపబడును అని శుభవార్తను అందించడం జరిగింది. ప్రళయ కాలం వరకు ఈ జమాఅత్‌పై మోపబడు బాధ్యతలు సిద్ధాంత పరంగా, వివరముగా ముహమ్మదియ్య సమాజంతో మరియు ఇస్లాంతో అనుసంధానమై ఉన్నాయి. అదే విధముగా అహ్మదియ్య జమాఅత్ ప్రళయ దినము వరకు కొనసాగును. అందుకే అహ్మదియ్య జమాఅత్ ఉపశాఖల జీవతం కూడ ప్రళయ దినము వరకు ఉండును. ప్రతి కాలంలో ఈ ప్రాథమిక ఉపశాఖ దాని ముఖ్య శాఖ నుండి అనగా అహ్మదియ్య జమాఅత్ సంస్థ లేదా దాని ఉపశాఖలు అన్ని కాలంలో ప్రారంభ సౌందర్యాన్ని, దాని వాస్తవికతను అందాలను కాపాడుకుంటూ పోవును. దానిని రెట్టింపు చేసుకుంటూ పోవడం కూడ ఒక విధిగానే భావించబడును. ఈ విధి ఈ ఉపశాఖలకు నాయకత్వం వహించు వారి చేతిలో ఉండును.

మరల వారు ఇలా తెలిపారు: మనం ఒక చోట నిలబడి ఉండలేము. ఎందుకనగా నిలకడ అనేది మరణంతో సమానం. జీవితానికి ఇదొక ప్రాథమిక సూత్రం. కావున ఈ విషయాన్ని మనలోని ప్రతి స్థాయికి చెందిన, ప్రతి ఉపశాఖకు, ప్రతి జమాఅత్ వ్యవస్థాపరుడికి, ప్రతి పదవిదారుడికి ఎల్లప్పుడు గుర్తుండిపోవాలి. మనం ఎక్కడ కూడ నిలకడగా ఉండకూడదు, ఎందుకనగా నిలకడ అనేది మరణంతో సమానం. ఇది జీవిత ప్రాథిమిక సిద్ధాంతానికి చెందినది. మరల ఇలా తెల్పినారు: ప్రతి నూతనంగా బాధత్యలు చేపట్టు నాయకుడికి గత నాయకుల కంటే ఎక్కువ బాధ్యతలు ఉంటాయి. ఎందుకనగా రాబోవు నాయకుడికి తన కంటే రెండు సంవత్సరాల ప్రణాళికను పరిస్థితులను అంచనా వేసుకుంటూ ముందుకు కొనసాగవలసి ఉంటుంది. గత నాయకుడు అప్పగించిన బాధ్యతను ముందుకు తీసుకపోవలసి ఉంటుంది. పని భారం పెరుగుతుంది. మరల ఇలా తెలిపారు: పని భారం పెరుగుతుంది. నూతన మార్గదర్శకాలు, కేంద్రీయా ఆదేశాలు అనగా ఖిలాఫత్ నుండి వర్తమాన ఖలీఫా నుండి నూతన ఆదేశాలు జారి అవుతుంటాయి. క్రొత్త క్రొత్త పరిస్థితులకు అనుగుణముగా క్రొత్త క్రొత్త బాధ్యతలు అప్పగించడం జరుగుతుంది. గత సాంప్రదాయాలను కూడ కొనసాగించవలసి ఉంటుంది. నూతన అవసరాలను తీర్చుటకొరకు, నూతన సమస్యలను అర్థం చేసుకోవడం కోసం, నూతన ప్రయత్నాలు, నూతన సంకల్పాలతో ముందుకు సాగవలసి ఉంటుంది.

మరల ఇలా తెలిపారు: అల్లాహ్ తాలాకు ప్రియమైన ఈ సోదరుడు, యువకుడు హమీదుల్లాహ్ గారికి, వారు జమాఅత్‌కు అందించినటు వంటి, వారికి సాధ్యమైన విధముగా నెరవేర్చిన బాధ్యతలకు ప్రతిఫలములను నొసంగుగాకా!. వారిపై మోపబడు మరికొన్ని బాధ్యతలు, ఇతర శాఖలకు చెందినవి, ధార్మిక బాధ్యతలు ఏ రకముగా వారి భుజాలపై పడినను చివరి క్షణం వరకు వాటిని అదే విధముగా నెరవేర్చు భాగ్యమును కల్పించుగాకా!.
(మష్అలే రాఅ, సంపుటి 2, పుట 414-415, ప్రసంగం, డిసంబర్ 1, 1973)

1974 నాటి విపత్కర పరిస్థితులలో చౌద్రీ గారు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ గారి ఆదేశానుసారం, విపత్కర కమిటిని ఏర్పాటు చేసి అందుకు ఎనలేని సేవలు అందించారు. (సిల్‌సిలాయే అహ్మదియ్య, సంపుటి 3, పుట 281)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా లండన్‌కు ప్రస్థానం చేసిన తరువాత హుజూర్ అన్వర్ ఆదేశం మేరకు వారు లండన్‌కు వచ్చి సుమారుగా ఒక సంవత్సరం పాటు ఇక్కడే ఉన్నారు. ఇక్కడ జమాఅత్ కేంద్రియా కార్యాలయం మరియు ఇతర వ్యవస్థల నిర్వాహానను చక్కదిద్దుటలో చాలా వరకు కృషి చేశారు. 1982 నుండి 1999 వరకు సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్‌గా సేవలందించు భాగ్యమును పొందారు. ఆ కాలంలో ఇన్ని సంవత్సారాలు అని నిర్ణయించబడలేదు. సుమారు 17 సంవత్సరాల వరకు సదర్ అన్సారుల్లాహ్‌గా కొనసాగారు. వీరు అన్సారుల్లాహ్ సదర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న తరుణంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఉపదేశాలను కూర్పు చేసి సబీలుర్రిషాద్ అనే పేరుతో ఒక సంపుటిని ప్రచురించారు. అనేక సంఖ్యలో అతిథి గృహాల నిర్మాణాలను చేపట్టారు. (అన్సారుల్లాహ్ రబ్వా, జనవరి 2000, పుట 15,17)

1989లో అహ్మదియ్య జమాఅత్ శతాబ్ది వేడుకల ఒక కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటికి కూడ సదర్‌గా బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు వారు అహ్మదియ్య శతాబ్ది వేడుకల కమిటికి సెక్రటరిగా బాధ్యతలు నిర్వహించు భాగ్యమును పొందారు. 2005లో కూడ ఖిలాఫత్ అహ్మదియ్య జూబ్లీ కమిటికి కూడ సదర్‌గా కొనసాగారు. ఆ కార్యాచరణ చాలా విస్తృత స్థాయిలో ఉంటుంది కావున నేటి వరకు వారు సదర్‌గానే కొనసాగుతూ వచ్చారు. నేటి కూడ అందుకు సంబంధించిన అనేక కార్యక్రమాలు ప్రచురించబడుచున్నాయి.

ఏప్రిల్ 2003లో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా మృతి చెందిన సమయంలో ఖిలాఫత్ కమిటి ఎన్నికల విభాగానికి అధ్యక్షతను వహించు భాగ్యమును పొందారు. వకీలే ఆలా స్థాయిలో వారు ఆఫ్రికా, యూరప్‌లతో పాటు అనేక ఇతర దేశాలను పర్యటించారు.

1973లో గౌరవనీయులైన సయ్యద్ మీర్ దావూద్ అహ్మద్ గారు మృతి చెందిన సమయంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ తాలా వారికి జల్సా సాలాన అధికార బాధ్యతలను అప్పగించారు. 1973 నుండి నేటి వరకు వీరే జల్సా సాలాన అధికారిగా కొనసాగారు. 1983 తరువాత నుండి పాకిస్తాన్‌లో జల్సాలు నిర్వహించబడడం లేదు. కాని అక్కడ పటిష్టమైన వ్యవస్థ కొనసాగుతున్నది. వారు ఆ బాధ్యతలు వదిలి పెట్టలేదు. నిరంతరంగా పరిస్థితులకు అనుగుణముగా వారు అప్‌డేట్ చేస్తూ వచ్చారు. పరిస్థితులు చక్కబడి, అల్లాహ్ తాలా అవకాశాన్ని కల్పించినప్పుడు జల్సాలు నిర్వహించవలసి వచ్చినచో అదిక సంఖ్యలో నిర్వహించుటకు, ఎంతో పటిష్టముగా ఏర్పాటు చేయుటకు తగిన సౌకర్యాలను ఏర్పర్చినారు. వారిలో చాలా గొప్పసామర్థ్యం గలదు. అందుకు అనుగుణముగా వారు సేవలందిస్తూ వచ్చారు. జల్సా సాలాన ముఖ్యాధికారిగా కొనసాగుటకు ముందు వారు అనేక శాఖలలో సేవలందించారు. 1991నాటి ఖాదియాన్ జల్సా సాలానలో

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా పాల్గొన్నప్పుడు హుజూర్ వీరినే జల్సా సాలాన అధికారిగా నియమించారు. ఆ తరువాత వారిని ప్రశంశిస్తూ జుమా ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు: పాకిస్తాన్‌కు చెందిన చౌద్రీ హమీదుల్లాహ్ గారు మరియు మియాఁ గులాం అహ్మద్ గారు చాలా రోజుల వరకు సేవలందించారు. వీరు ఖాదియాన్‌కు చేరుకొని అక్కడి సమస్యలను అర్థం చేసుకున్నారు. ఆ తరువాత నా ఆదేశానుసారం అన్ని రంగాలలో అన్ని విధాలుగా ఏర్పాట్లను సిద్ధం చేయడంలో ఎంతో కీలక పాత్రను పోషించారు. ఖాదియాన్‌కు చెందిన కొద్ది పాటి అహ్మదియ్య సభ్యులకు ఇంత విశృత స్థాయిలో ఏర్పాట్లు నిర్వహించడం, వాటిని నెరవేర్చడం సాధ్యం అయ్యేది కాదు. (ఖాదియాన్ పర్యటన (దౌరా) 1991, పుట 171)

1977లో వారిని జల్సా సాలాన అధికారిగానే కాకుండా జియాఫత్ శాఖకు నాజిర్‌గా కూడ నియమించారు. 1977 నుండి 1987 వరకు నాజిర్ జియాఫత్‌గా సేవలందించారు.

వారి జ్ఞాపకార్థముగా వారి శ్రీమతి రజియా ఖానంతో పాటు వారి ఒక కుమారుడు మరియు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారి కుమారుడు రషీదుల్లాహ్ గారు కెనడాలో నివసిస్తున్నారు. వారి ఒక కుమార్తే లండన్‌కు చెందిన జహీర్ హయాత్ గారి భార్యగా లండన్‌లోనే ఉన్నారు. మరో కుమార్తే రజియా హమీద్ స్వీడన్‌కు చెందిన కమాల్ యూసూఫ్ గారి కోడులుగా ఉన్నారు.

హమీదుల్లాహ్ గారి శ్రీమతి ఇలా తెల్పినారు: 1960లో మా వివాహం జరిగింది. వివాహం తరువాత నేను గమనించిన విషయమేమనగా వారికి లభించు అలవెన్స్‌లో నుండి ముందుగా చందా చెల్లించేవారు. ముందుగా చందా చెల్లించిన తరువాతనే ఇంటి ఖర్చులకు ఖర్చుచేయమని నాకు కూడ నచ్చజెప్పారు. చౌద్రి గారి వివాహ సమయంలో వారికి 80 రూపాయలు మాత్రమే అలవెన్స్‌గా లభించేవి. ఆ నాటి పరిస్థితులను నేడు ఎవరు కూడ ఊహించలేరు. తక్కువ ధరల కాలమే అయినా కూడ ఆ కాలంలో 80 రూపాయలు చాలా చిన్న మొత్తం. వారి జీతం 80 రూపాయలు, చాలా ఇబ్బందులు ఉండేవి. ఆ జీతంలో నుండి చందాలు చెల్లించిన తరువాత జీవితం ఎలా గడుస్తుంది అనేది సమస్య. కాని చందా చెల్లించిన శుభముల వలన అల్లాహ్ తాలా అనుగ్రహించేవాడు. చాలా ప్రశాంతముగా జీవితం గడిచిపోయేది. బహుశా నాకు తెలిసి వీరు ఆ కాలంలో కాలేజిలో పని చేస్తున్నారు కావచ్చును. ఎందుకనగా కాలేజ్ సేవకుల కంటే ఇతర జమాఅత్ సేవకులకు అనగా మురబ్బీలకు, జీవిత సమర్పితులకు ఇంతకన్న తక్కువ జీతం ఉండేది.

మరల వారు ఇలా వ్రాసారు: వారు తహాజ్జుద్‌సల్పేవారు, ఐదు పూటల నమాజ్‌లను వారు క్రమం తప్పకుండా సామూహికముగా మస్జిద్‌లలో లేదా కార్యాలయాలలో సల్పేవారు. అనారోగ్యముగా ఉన్నప్పుడు మాత్రమే ఇంట్లో సల్పేవారు. నమాజ్‌ల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసేవారు. చివరి క్షణాల వరకు నమాజ్‌లను సమయానుకూలముగా, పూర్తిగా చదువేవారు. నాకు కూడ తహాజ్జుద్ అలవాటు పడింది. అన్ని నేను వారి నుండే నేర్చుకున్నాను.

మరల వారు ఇలా తెల్పినారు: నాతో వారు ఎంతో బాగా వ్యవహరించేవారు. ఇంటికి ఏ వస్తువును తీసుకవచ్చినా ముందుగా నాకే ఇచ్చేవారు. ఆ తరువాత పిల్లలకు ఇచ్చేవారు. పనులు అధికముగా ఉండడం వలన ఇంటికి కార్యాలయం నుండి ఆలస్యముగా వచ్చేవారు. రాత్రి వేళ వరకు కార్యాలయంలోనే పని చేసేవారు. ఎంత ఆలస్యమైనను బయటి ద్వారపు తాళం చెవుల ద్వారా వారే ఇంట్లోకి ప్రవేశించేవారు, ఎన్నడు కూడ బెల్లు కొట్టేవారు కాదు, ఎన్నడు కూడ నన్ను నిద్ర నుండి మేలుకొల్పలేదు, చౌద్రి గారికి సరిపడు అన్నం, కూరలు అన్నియు వారికి అందుబాటులో పెట్టి నేను పడుకునేదానిని, వారు బయటి నుండి వచ్చి స్వయముగా వారే అన్నమును వేడి చేసుకొని, భుజించేవారు. ఏనాడు కూడ ఎలాంటి కోరికలు కోరలేదు. తినడానికి ఏది అందుబాటులో ఉన్నను వారు సంతోషంతో భుజించేవారు, వారికి అందుబాటులో ఉన్న వస్త్రాలను ధరించేవారు. ఏనాడు ఎలాంటి ఆరోపణలు చేయలేదు. ఇంట్లో శాంతి సామరస్యతలు నెలకొల్పుటకు ఇది చాలా ముఖ్యమైన సూత్రం. ఒకవేళ ఈ సూత్రంపై ఆచరించినచో 80% ఇంటి సమస్యలన్ని కనుమరుగైపోతాయి. అమరులు, పదవి దారులు, ప్రముఖ వ్యక్తులు, సేవకులు, సేవకుల కుటుంబీకులను, ఇతర పరిచయస్థుల జనాజ నమాజ్‌లలో పాల్గొనేవారు. సమాధి అయ్యేవరకు అక్కడే ఉండేవారు. ఎవరి పట్ల కూడ మనస్సులో కోపాన్ని పెంచుకునేవారు కాదు. ఇతరుల లోపాలను కప్పిపుచ్చేవారు. కరుణా స్వాభావ గుణం గలవారు. పిల్లలకు కూడ కరుణా స్వభావం గల తండ్రి. ఏ బంధువు పట్ల అయిష్టత చూపేవారు కాదు, సంధి చేసుకోవడంలో ముందుండేవారు. అన్ని గౌరవాలు అల్లాహ్‌కే చెందుతాయి అని అనేవారు. తమ సోదర సోదమరీమణులను, ఇతర బంధువులను చాలా చక్కగా చూసుకునేవారు. ప్రతి గురువారం రబ్వాలో ఉన్నటు వంటి తమ సోదరీమణుల ఇంటికి వెళ్ళి వచ్చేవారు. చౌద్రీ గారు తమ తల్లిదండ్రులను కూడ చాలా బాగుగా చూసుకున్నారు. మరల వారిట్లు తెలిపారు. నాకు ఆపరేషన్ అయ్యింది, 10 రోజుల వరకు ఆసుపత్రిలోనే ఉన్నాను. పడుకోవడానికి అక్కడ చోటు లేనేలేదు. అయినా కూడ నా గదిలో నేలపైనే వారు పడుకునేవారు. కాని నేను క్రింద పడుకోలేనని ఎన్నడు ఎలాంటి అభ్యంతరం తెలుపలేదు. పైగా కరుణా స్వభావ భర్తగారు. నేను అనారోగ్యంతో తాహిర్ హార్ట్‌లో చేరినప్పుడు అక్కడ కూడ నాతో ఉన్నారు. అన్ని విధాలుగా సపరిచర్యలు చేసేవారు. మరల వారి కుమార్తే ఇలా వ్రాసారు: మా అమ్మతో ఏనాడు కూడ గట్టిగా మాట్లాడలేదు. మాకు కేవలం తండ్రిగానే కాకుండా ఒక స్నేహితుడి వలే మెలిగేవారు. మేము అన్ని విషయాలను వారితో పంచుకునేవారము. సాధారణముగా మా చిన్నతనం నుండే మా గదిలో తహాజ్జుద్ నమాజ్ సలుపేవారు. ఆ సమయంలో వారు చేసే దుఆ విన్నందున నాకు నేటికి ఆ దుఆ గుర్తుండిపోయింది.

ఓ శక్తి వంతుడా! అన్ని రకాల విపత్తుల నుండి మమ్ము కాపాడుము.

బాల్యంలో మేము పడుకోవడానికి ముందు కథలు వినిపించేవారు, స్వీడన్ వచ్చిన సమయంలో వారు మా పిల్లలకు కూడ కథలు వినిపించేవారు. మా తండ్రి గారు మా కొరకు దుఆల ఒక బంధాగారం.

మరల వారి మరొక కుమార్తే ఇలా వ్రాసారు: ఉదయం టిఫిన్ చేసిన తరువాత వెంటనే కార్యాలయానికి వెళ్ళేవారు, మధ్యాహ్నం వేళ ఆలస్యముగా ఇంటికి వచ్చేవారు, ఆసర్ తరువాత మరల కార్యాలయానికి వెళ్ళేవారు, ఇషా తరువాత మరల ఆలస్యముగా ఇంటికి వచ్చేవారు. బాల్యంలో మాకు మాథమెటిక్స్‌లో ఏవైన అనుమానములు ఉన్నచో మాకు ఫజర్ నమాజ్ తరువాత ఒక గంట పాటు నేర్పించేవారు.

ఒకసారి జల్సా సాలానా పర్యవేక్షణ కార్యక్రమములో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారు వారితో మీరు నా పళ్ళెంలో నాతోపాటు కలసి భోజనం చేయండి అని అన్నారు. మట్టి పాత్రలలో కూర వేసి ఇచ్చేవారు. కావున హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మ గారి ముందు పెట్టిన కూర పాత్రలో నుండే ఇద్దరం కలసి తిందాం అని చౌద్రీ గారితో ఖలీఫా గారు అన్నారు.

వారు వాస్తవానికి జీవిత అంకిత స్పూర్తిని నెరవేర్చినారు. అన్నపానియాలు, నిద్రకు ఉపక్రమించడం మినహా మిగిత సమయమంతయు జమాఅత్ సేవకు ఖర్చు చేసేవారు, ఎన్నడు సమయాన్ని వృధా చేసేవారు కాదు. మరల వారి కుమార్తే ఇలా తెల్పినారు: నేను బాల్యంలో ఉన్నప్పుడు మా తండ్రి గారు నాకు కొన్ని విషయాలను నేర్పించారు. పై చేయి క్రింది చేయి కన్న చాలా గొప్పది. నేను బాల్యంలో చేతులు చాపి ఇతరుల నుండి నాకు కావలసిన వస్తువులను అడిగి తీసుకునేదానిని. అప్పుడు వారు అలా కాకుండా పై నుండి తీసుకొమ్మని సంజ్ఞలతో చెప్పేవారు. రూపాయాలు గాని, మరే వస్తువు గాని పై నుండే పట్టుకొని తీసుకోవాలి అని నేర్పించేవారు. ఇది కూడ మంచి క్రమశిక్షణ. ప్రాపంచిక సామాగ్రి పట్ల వారికి అంతగా ఆసక్తి ఉండేది కాదు. వారికి ఎవరైన ఎంత పెద్ద బహుమానంను ఇచ్చిన కూడ వారి కన్నులలో ఎన్నడు కూడ ఉత్సాహంను చూడలేదు. వారి కన్నుల ఆనందం, ఉత్సాహం కేవలం జమాఅత్ సేవలోనే కనిపించేది. ఫోన్ మంచం ప్రక్కనే పెట్టుకునేవారు, 24 గంటల పాటు అందరికి అందుబాటులో ఉండేవారు.

మరల వారి పెద్ద కుమార్తె ఇట్లు వ్రాస్తున్నారు. తమ పిల్లలపై వారు గట్టిగా నిఘా వుంచేవారు. వారి మనోభావాలను, ఆలోచనలను బాగా అర్థము చేసుకునేవారు. తమ స్వంత విషయములో ఎన్నడు మాపై ఎలాంటి ఒత్తిడి వేయలేదు. ఈ పని చేయండి, ఆ పని చేయండని చెప్పే వారు కాదు. స్వంత పనులు తాము స్వయంగా చేసుకునేవారు. ఎల్లప్పుడు మాకు సహకరించుటకే ప్రయత్నించేవారు. నా పిల్లలను కూడ తన దగ్గర కూర్చోబెట్టుకొని జమాఅత్ విషయములు వినిపించేవారు. జీవిత సమర్పణ శుభములు, ఖిలాఫత్‌తో తమ విశ్వాసభరిత సంఘటనలు వినిపించేవారు. వారు మాట్లాడే ప్రతి విషయము ఒక ఉద్ధేశముతో కూడినదై వుండేది. ఆ విషయము మాపై సానుకూల ప్రభావము చూపేది.

వారి కుమారుడు కూడ ఇలాగే వ్రాశారు. వారు సదా రెండు విషయములపై ఎక్కువ శ్రద్ధ వహించేవారు. నమాజులు, వర్తమాన ఖలీఫా ఖుత్బా ఎట్టి పరిస్థితిలో విడిచి పెట్టకూడదని అనేవారు. వర్తమాన ఖలీఫా ఆదేశించిన ప్రతి విషయమును సాధ్యమైనంత వరకు పాటించవలెను. వారింకా ఇట్లు చెప్పిరి. కెనడా దేశస్తులకు ప్రచారము చేయదలచినచో, వారిని ప్రభావితం చేయదలచినచో ఈ వ్యక్తి మమ్ములను గౌరవిస్తాడు, మమ్ములను ఆదరిస్తాడనే భావన వారిలో పడేటట్లు వ్యవహరించవలెనని నాకు ఎల్లప్పుడు చెప్పేవారు.

తహ్రీకె జదీద్ వకీలుత్తస్నీఫ్ జమీలుర్రహ్మాన్ రఫీఖ్ గారిట్లు వ్రాసిరి. చౌద్రీ గారితో చిరకాల సంబంధముండెను. చౌద్రీ గారి తండ్రి గారు ముహమ్మద్ బఖ్ష్ గారు మంచి ధర్మమూర్తులు. సత్యస్వభావికులు. ఈ గుణములే చౌద్రీ గారిలో ఇమిడిపోయి, ఉన్నత స్థాయికి చేరినవి. వారి తండ్రి ముహమ్మద్ బఖ్ష్ గారు చౌద్రీ ఫజల్ అహ్మద్ గారిని అల్లాహ్ వైపు ఆహ్వానించేవారు. ఇది 60, 70 సం॥ల క్రితం నాటి విషయము. వీరి తండ్రి వలన చౌద్రీ ఫజల్ అహ్మద్ గారు అహ్మదియ్యత్ స్వీకరించారు. ఈ సంబంధము వలన అనగా జమీలుర్రహ్మాన్ గారింకా ఇట్లు వ్రాస్తున్నారు. చౌద్రి ఫజల్ అహ్మద్ గారు తర్వాత నాకు మామయ్య అయినారు. ఈ బంధుత్వమును వారు మంచిగా నెరవేర్చినారు. వారు నాకు ఉపాధ్యాయులుగా కూడ వుండేవారు. నేను బి.ఎస్.సి.లో వున్నప్పుడు వారు గణిత శాస్త్రములో ఎమ్.ఏ.పూర్తి చేసుకొని వచ్చారు. కొంత కాలము వరకు వారు మాకు బోధించారు. చాలా శ్రద్ధతో బోధించేవారు. తద్వారా మేము చాలా ప్రభావితులయ్యేవారము. నియమ నిబంధనలను గట్టిగా పాటించేవారు. కాని దయాగుణస్తులు. అసవరమున్న ఉద్యోగులకు గోప్యముగా సహకరించేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము జమాఅత్ నగదును చాలా జాగ్రత్తగా వినియోగించేవారు. కొన్ని పదముల కొరకు మొత్తం కాగితమును ఉపయోగించే బదులు సగం కాగితమును వాడవలెనని చెప్పేవారు. ప్రతి విషయమును లోతుగా గ్రహించేవారు. ఏదేని సమస్య ఎదురైనచో దాని అన్ని కోణములను పరిశీలించిన తర్వాతనే నిర్ణయము తీసుకునేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ విశిష్టత వారిలో చాలా బాగా వుండెను.

వకీలుద్దీవాన్ లయిూఖ్ నాసిర్ గారిట్లు వ్రాసిరి. చౌద్రీ గారు నాకొకసారి ఇట్లు చెప్పిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్యహ్‌గా వున్నప్పుడు చౌద్రీ గారు ముఆవిన్ ఇజ్తిమాగా విధుల్లో వుండిరి. లంగర్ ఖానా (సత్రము) పరిస్థితులను చూసిరమ్మని హజ్రత్ ఖలీవతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా చౌద్రీ గారికి చెప్పిరి. లంగర్ ఇజ్తిమా సమయములో కూడ నడిచేది. కావున అన్నము ఎలా వండినారో, ఎంత వరకు పూర్తి అయినదో తెలుసుకొని రమ్మని అనిరి. చౌద్రీ గారిట్లనిరి. నేను బయలు దేరుతుండగా హజ్రత్ గారు తిరిగి పిలిచి

ఇట్లనిరి. లంగర్ ఇంచార్జి గారు చాలా కఠిన మనస్కులు. వారు నిన్ను లోనికి రానివ్వరు. నువ్వు ఎలాంటి అధికారము లేకుండా వెళ్ళుతున్నావు. పైగా వారు పెద్ద వయస్కులు. కావున నేను వారికి సహాయకునిగా వుండగా వారు సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్ బ్యాజ్ తీసి నాకు పెట్టి, ఇట్లనిరి. సదర్ ఖుద్దాముల్ అహ్మదియ్యాహ్ పంపినారనే సాక్ష్యము ఇప్పుడు నీ దగ్గర వున్నది. ఇప్పుడు వెళ్ళి నివేదిక తీసుకొని రమ్మని ఆదేశించిరి.

బయట జమాఅత్లకు వెళ్ళి, ప్రజలను కలవండని నేనొకసారి నాజిర్లు, వుకలాకు చెప్పి వుంటిని. తర్వాత కూడ రెండు మూడు సార్లు చెప్పాను. వారికి నా సలాం చెప్పండి. అప్పుడు చౌద్రీ గారు కూడ వెళ్లిరి. వ్రాసే వారు ఇట్లు వ్రాసిరి. రెండు సార్లు వెళ్ళిరి. నేను వారితో కలిసి పర్యటనలో పాల్గొన్నాను. వారికి జిల్లా సర్గోధా అప్పగించబడెను. వారు ప్రతి ఇంటికి వెళ్ళిరి. ప్రతి ఇంటికి చేరుకొనిరి. ఇంట్లో ఎవరైనా కలవని వ్యక్తి వున్నచో అతని గురించి వాకబు చేసుకొని అతను పని చేసే చోటకు వెళ్ళి అతణ్ణి కలిసేవారు. ఎదైనా ప్రాంతానికి వాహనము వెళ్ళలేనిచో కొన్ని కిలోమీటర్లు నడిచి ప్రజల వద్దకు చేరుకొని వారికి సలాం అందించిరి. విధేయత, ఆచరణ సంపూర్ణ రీతిలో చేయాలనే ప్రత్యేక అలవాటు వారిలో వుండెను. నేను ఇచ్చిన సందేశమును అనేక సార్లు చదివి వినిపించేవారు. నేనిచ్చిన సందేశములో ఏదైనా అటు ఇటు చెప్పినచో నాకు గుర్తు చేయండని తమ తోటి వారికి చెప్పి వుంచిరి. వారింతగా ఖచ్చితత్వముతో పని చేసేవారు. కార్యాలయములో ఏదైనా తప్పు, పొరపాటు జరిగినచో ఆ విషయము తప్పకుండా ఖలీఫతుల్ మసీహ్‌కు తెలియజేయాలని వారు నొక్కి చెప్పేవారు. తద్వారా దుఆ లభించును, సవరణ కూడ జరుగునని అనేవారు. ఎంతో సాదాతత్వము కలిగి వుండిరి. పర్యటనలో ఎలాంటి ప్రోటోకాల్ పాటించకూడదని వారు తమ సహచరులకు చెప్పి వుండిరి. భోజన సమయము వచ్చినప్పుడు ఎక్కడ సమయము దొరుకునో అక్కడే భుజించేవారు. కొన్ని సార్లు వాహనములోనే కూర్చొని భోజనము చేసేవారు. గ్రామాలలో తిరుగుతున్నప్పుడు కొన్ని సార్లు పొలాల్లో ఒడ్డున కూర్చొని భోజనము చేసేవారు. జమాఅత్‌లలో కొన్ని సార్లు ఇక్కడ మా కొరకు ఉపన్యాసము చేయండని ప్రజలు అన్నప్పుడు ప్రస్తుతం నాకు ఆదేశము అందిన విషయమును మాత్రమే పాటిస్తానని చెప్పి ఉపన్యాసము చేయుటకు నిరాకరించేవారు.

తమ వీధిలోని మస్జిదులలో నమాజులు సలుపండని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఖాదియాన్ వారిని, రబ్వా వారిని ఆదేశించి వుండిరి. చివరి వరకు వారు ఈ ఆదేశమును కూడ పాటించుటకు ప్రయత్నించిరి. కేంద్ర మస్జిద్ ముబారక్‌లో వచ్చినప్పుడు కూడ కనీసం ఏదేని ఒక్క నమాజ్ తమ వీధి మస్జిద్‌లో తప్పక సలుపుటకు కృషి చేసేవారు. రాత్రి పూట కూడ కార్యాలయానికి వచ్చేవారు. కార్యాలయములో ఎవరు లేకున్నను కార్యాలయములో తమకు పని వున్నచో వారు స్వయంగా వచ్చి కార్యాలయము తెరుచుకుని పని చేసుకునేవారు. ఈ అలవాటు వారికి కళాశాల కాలము నుండే వుండెను. కాళాశాల కాలము నాటి ఒక ఆసక్తికర సంఘటన ఇట్లు వ్రాస్తున్నారు. ఒకసారి రాత్రి పూట వారు తాలీముల్ ఇస్లాం కళాశాలలోని సిబ్బంది గదిలో కూర్చొని పని చేస్తుండిరి. అప్పుడు సహాయ ఉద్యోగి వచ్చి ఒక డబ్బా వారికి ఇచ్చెను. అందులో తినే వస్తువు ఏదో వుండెను. అనగా అందులో బిర్యాని లేదా పలావ్ వుండెను. దీనిని ప్రిన్సపాల్ గారు పంపారని అతడు చెప్పెను. అప్పుడు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ గారు ప్రిన్సపాల్‌గా వుండిరి. వీరు అక్కడ కూర్చున్నారని హుజూర్‌కు తెలియదు. మీరు అక్కడ కూర్చున్నారని నాకు నమ్మకముండెను అందుకే అక్కడ కూర్చున్న వ్యక్తికి ఇచ్చి రమ్మని నేను చెప్పివుంటినని తర్వాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా తెలిపిరి.

వారింటికి ఎవరైనా వచ్చినచో స్వయంగా అతిథి మర్యాదలు చేసేవారు. తమ క్రింది సిబ్బందికి ఇంట్లో వున్నదేమైనా సంకోచించకుండా అందించేవారు. లయీఖ్ ఆబిద్ గారిట్లు వ్రాసిరి. చిన్న చిన్న విషయములలో సైతం చాలా జాగ్రత్తగా వ్యవహరించేవారు. ఏదేని నివేదికను, ఉత్తరమును చదవనిదే సంతకము చేసేవారు కాదు. అధికారుల కొరకు ఇది చాలా ముఖ్యమైన విషయము. చూడకుండానే సంతకము చేయకండి. సమయ పాలన పాటించేవారు. ప్రతి పనిని నిర్ణీత సమయములో చేసే అలవాటు ఎంతగా వుండెననగా సమయముపై వారు అధికారము చెలాయించేవారు. దానిని ఇష్టమున్న రీతిలో మరల్చుకునేవారు. సమయమును ఇంతగా పాటించేవారైనను గౌరవమర్యాదలను తప్పక గుర్తుంచుకునే వారు. నమాజు కొరకు మస్జిదునకు వచ్చినప్పుడు దైవ స్మరణలో నిమగ్నమయ్యేవారు. ఘడియారము వైపు చూసేవారు కాదు. సాధారణంగా ప్రజలకు అలవాటు వుంటుంది. నామజ్ సమయము అయినప్పుడు నమాజ్ ఎందుకు మొదలు కాలేదని ఘడియారాల వైపు చూడడం మొదలు పెట్టుతారు. ఇమామ్ వచ్చినప్పుడు నమాజ్ చదివేవారు. బయటి నుండి వచ్చే ముబల్లిఘీన్లకు ఉపదేశములు చేసేవారు. తరచుగా వారిట్లు హితబోధ చేసేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములు చదవండి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములలో వున్నటువంటి బోధనలను ఆచరించండి. ఇలా మనము ప్రపంచమంతటా ఒకే తరహాలో అహ్మదీయుల స్థితిని మార్చవచ్చును.

సమీవుల్లాహ్ సయ్యాల్ గారిట్లు తెలిపిరి. మేము కలిసి ఒకేసారి పదవ తరగతిలో ఉత్తీర్ణులైనాము. చదువు పూర్తి చేసుకున్న తర్వాత హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని వద్దకు చేరుకున్నాము. జీవితము సమర్పించాలని మనవి చేశాము. హుజూర్ కరుణించి ఆమోదించారు. చివరి వరకు సుమారు 71 సం॥లు వివిధ రంగాలలో సేవలందించారు. నేను కూడ వారితో పని చేశాను. తమ సద్గుణముల వలన వారొక అద్భుతమైన మనిషి. సానుభూతిపరులు, అనుక్షణం జమాఅత్ సేవకులు. ఖిలాఫత్ పట్ల అంతులేని ప్రేమ, అభిమానము కలిగి వుండిరి. క్రొత్తగా వచ్చే జీవిత సమర్పితులను వారు చాలా చక్కగా తీర్చి దిద్దేవారు. వారిలో ఇదొక గొప్ప విశిష్టత వుండెను. అందుకే నేను కూడ సంస్కరించవలెనని కొందరు జీవిత సమర్పితులను వారికి అప్పగించి వుంటిని. వారు చాలా గొప్ప రీతిలో వారిని తీర్చి దిద్దిరి.

హలీమ్ ఖురైషీ గారిట్లు తెలిపిరి. నిర్వహణ, ఆర్థిక అంశాలలో చాలా కఠినంగా వ్యవహరించేవారు. దుర్వ్యవస్థను అస్సలు భరించేవారు కాదు. ఆర్థిక అంశాలలో గట్టి నిఘా పెట్టేవారు. ధరల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకునేవారు. ఏదైనా బిల్లు వచ్చినప్పుడు అందులో పది రూపాయలు ఎక్కువ వున్నను ఫలానా దుకాణములో ఈ వస్తువు ధర వంద రూపాయలుండగా మీరు 110/- రూపాయలు ఎందుకు ఖర్చు చేశారని అడిగేవారు.

జల్స సాలానాలో గల రోటీ ప్లాంట్‌లో ఇంజనీర్‌గా వున్నటువంటి అమీర్ ఖైసరాని గారిట్లు తెలిపిరి. చౌద్రీ గారు సలహాలకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారు. ఏదేని నిర్ణయము తీసుకునే ముందు సంబంధిత అధికారునితో లేదా నిపుణులతో సలహా సేకరించేవారు. ప్రతి క్రొత్త అడుగు వేసే ముందు దాని గురించి వివరంగా అధ్యయనం చేసేవారు. పెద్ద ఎత్తున అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే ఏదేని నిర్ణయానికి వచ్చేవారు. పవిత్ర శుక్రవారము రోజున కార్యాలయములు మూసి వున్నప్పుడు రోటీ ప్లాంట్‌ను ట్రయల్ కొరకు నడిపేవారు. ఇదే విధంగా చివరి వారములో సెలవు వచ్చినప్పుడు కూడ అధికంగా కార్యాలయానికి వెళ్ళేవారు. దీని గురించి తమతోటి పని చేసేవారికి ఇట్లు చెప్పేవారు. వ్యక్తిగతంగా ఏదేని ఇబ్బంది వచ్చినప్పుడు జమాఅత్ పనుల కొరకు ఎక్కవ సమయము వెచ్చించినచో అల్లాహ్ తఆలా స్వయంగా ఆ ఇబ్బందిని దూరము చేయునని మేము హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్‌తో నేర్చుకున్నాము. దార్లో కలిసిన వారితో చాలా మర్యాద, ఎంతో ఆప్యాయంగా కలిసేవారు. ప్రతి వ్యక్తితో అతనికి ఇష్టమున్న అంశము గురించి మాట్లాడేవారు. ఇంజనీర్ గారిట్లు తెలిపిరి. మృతి చెందక ముందు నిర్మాణ పనుల గురించి జరిగిన మీటింగులో నాతో పాటు మరికొందరు ఇంజనీర్లు కొంత ఆలస్యముగా చేరుకోగా మాపై ఆగ్రహము వ్యక్తపరచిరి. కాని అదే రోజు సెలవు తర్వాత నాకు ఫోన్ చేసి గతం మాదిరిగా నాతో నవ్వుతు ఇట్లనిరి. నేడు నేను బహుశా కొంత కఠినంగానే మాట్లాడినాను. అందుకు క్షమాపణ కోరుటకు ఫోన్ చేశాననిరి. అనంతరం నా యోగక్షేమాలు కూడ తెలుసుకొనిరి.

హాఫిజ్ ముజఫ్ఫర్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి. నేను మనవి చేయగా రిసర్చ్ సెల్ నిర్మాణము కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె ఆమోదము తెలిపిరి. చౌద్రీ గారితో భేటి కావాలని కూడ సూచించిరి. అప్పుడు వారు తామీర్ ఇర్షాద్‌లో సూచించిన రెండు చోట్లలోని ఒక చోట అనగా జామిఅహ్‌లోనే కార్యాలయము నిర్మించి ఇచ్చిరి. అభిప్రాయ సమావేశము జరుగుతున్నప్పుడు ఇట్లనిరి. మీరు ముమ్ముందు కూడ పని చేయాల్సి వుంటుంది. కనుక మొదటి విషయమమేనగా జమాఅత్‌కు భవిష్యత్తులో ఎదురయ్యే అవసరాలను గుర్తుంచుకోవలెను. రెండవ విషయమేమనగా తక్కువ ఖర్చులో పనులు అయ్యేటట్లు చూడవలెను. కేవలం కోరికల కొరకు పెద్ద కార్యాలయ బల్ల లేదా సేద తీరుటకు కుర్చి తీసుకునే బదులు అవసరమున్న మేరకు సముచితమైన ఫర్నీచర్ సిద్ధము చేసుకొనుటకు చూసుకోవలెను.

వకీలుత్తబ్షీర్ మాజిద్ తాహిర్ గారిట్లు వ్రాసిరి. వారి ప్రతి క్షణము ధర్మ సేవలో గడిచినది. కార్యాలయములోని వివిధ విషయముల గురించి వర్తమాన ఖలీఫా ఆదేశాలు చౌద్రీ గారికి పంపించినప్పుడు తక్షణమే ఎలాంటి ఆలస్యము చేయకుండా చర్యలు తీసుకునేవారు. ఎన్నో సార్లు రాత్రి పూట ఆదేశములు అందేవి. వాటిని పాటించుటకు చౌద్రీ గారు వెంటనే కార్యాలయానికి చేరుకునేవారు. వాటి గురించి తగిన చర్యలు తీసుకున్న తర్వాతనే ఇంటికి వెళ్ళేవారు. నిశ్చయముగా వారి కదలికలన్ని అనగా ఆగుట, కూర్చొనుట, నిలబడుట, నడుచుట, మాట్లాడుట, మౌనము పాటించుట అన్నియు వర్తమాన ఖలీఫా ఆదేశములకనుగుణంగా వుండేవి. కొందరు నియమ నిబంధనలకు అధిక ప్రాధాన్యతనిచ్చేవారుంటారు. నియమ నిబంధనలను పాటించాలని అంటారు. అటువంటి వారితో సదా వారిట్లనేవారు. వర్తమాన ఖలీపా ద్వారా వెలువడే ఆదేశములు, ఉపదేశములే మీ కొరకు నియమ నిబంధనలు. కనుక వాటినే పాటించండి. వాస్తవానికి నియమ

**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

**ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది. అయినను మీరు నిరాకరించినచో భూమ్యాకాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171).**

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

**ముందు విశ్వసించి, తరువాత విశ్వాసరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు.**

(నిసా: 138)

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

నిబంధనలో కూడ ఇటువంటి చట్టము వున్నది.

ప్రిన్సిపల్ జామిఅహ్ రబ్వా ముబష్షిర్ అయాజ్ గారిట్లు వ్రాసిరి. వీరు జమాఅత్ ఆచారముల, పిలుపుల పట్ల ఒక ఇంసైక్లోపీడియాగా వుండిరి. ఇది అక్షారల నిజమే. ఎంత వరకు అవకాశము లభించినా, దానిని మంచిగా, లోతుగా గ్రహించి పూర్తిగా సంబంధిత విషయములను అవగతము చేసుకునేవారు. ఇంకా ఇట్లనిరి. నేను కొన్ని సార్లు నా సహచర సిబ్బందితో ఇంట్లు చెప్తుంటాను. ఒక వేల మనము జామిఅహ్ గురించి చౌధ్రీ గారితో కలిసి మీటింగ్ చేసినచో మీ జామిఅహ్‌లో ఇన్ని మెట్లు వున్నాయి, ఫలానా ఫలానా చోట అది వున్నది, ఇది వున్నది. జామిఅహ్‌లో ఇటువంటి లోపాలు వున్నాయి. అని అన్ని విషయములను విడమరచి చెప్పగలరు. అతి లోతుగా ప్రతి విషయమును చూసేవారు. వారు ఏ విషయములో మీటింగ్ చేసినా దాని సమస్త కోణములను మంచిగా అధ్యయనం చేసి మీటింగ్ చేసేవారు. తమ సహచరులతో కూడ వారిలాగే అశించేవారు. ఇంకా ఇట్లు వ్రాసిరి. రబ్వా చరిత్ర మొత్తం వారి కనులలో, మెదడులో తిరుగుతుండేది. కొన్ని నెలల క్రితం చౌధ్రీ గారితో భేటి అయ్యే అవకాశము నాకు లభించినది. రబ్వాలోని చరిత్రాత్మక క్షేత్రముల గురించి కొందరు పెద్దల వ్యాఖ్యానములలో కొన్ని భేదాభిప్రాయాలు ఏర్పడుతుంటాయి. కావున మీరు వాటిని సరిదిద్దగలరని నేను వారితో మనవి చేసితిని. బదులుగా వారు నాకు చాలా విషయములు చెప్పిరి. ఫలానా ఫలానా వ్యక్తి సరియైన విషయము చెప్పగలడని వివరంగా చెప్పిరి. కాని కొందరి జ్ఞాపకశక్తి క్షీణించినది. కావున మీరు నాకు పట్టిక సిద్ధము చేసి పంపించినచో నేను మీ వెంట వెళ్లి నాకు గుర్తున్నంత వరకు నేను మీకు చెప్తాను. వారి నిరాడంబరత, వినయము ఎంత వరకుండెననగా స్వయంగా చాయె చేసి మాకు అందించేవారు. వారి నిరాడంబరత, వినయము తెలుపు ఒక సంఘటన ఇట్లు గలదు. కొన్ని సంవత్సరముల క్రితం ఖాదియాన్ జల్సకు వెళ్ళగా అక్కడ లంగర్ ఖానా ఉప పర్యవేక్షకులు మహ్ఫూజుర్రహ్మాన్ గారున్నారు. మేము నిలబడి మాట్లాడుచుంటిమి. చౌధ్రీ గారు అక్కడి నుండి వెళ్ళిరి. మేము సలామ్ చేశాము. మహ్ఫూజ్ గారు ఎంతో ప్రత్యేక భావముతో ఇట్లు చెప్పిరి. చౌధ్రీ గారు చాలా సాదా మనస్తత్వము కలిగిన వారు. ఇప్పుడే కొద్ది సమయము క్రితం నా దగ్గరికి వచ్చి మహ్ఫూజ్ గారు భుజించడానికి ఏమైనా వున్నచో త్వరగా వడ్డించండి. నేనొక మీటింగ్ నుండి వస్తున్నాను. 15, 20 నిమిషాల తర్వాత మరో మీటింగ్ మొదలవుతుంది. నేను వెళ్ళాలి అని సూచించిరి. అప్పుడు భోజన సమయము ముగిసిపోయెను. ఫ్రిజ్‌లో పెట్టి వున్న ఆహారము వేడి చేసి తీసుకొస్తాను. మీరు కాళ్ళు, చేతులు శుభ్రం చేసుకొని తయారై రండి అని నేను వారికి చెప్పాను. అనంతరం భోజనము వేడి చేసుకొని తీసుకొని వచ్చే వరకు కొంత ఆలస్యము అయినది. చౌధ్రీ గారు సమయము పాటించుటలో బాధ్యులైనందున వారు మీటింగ్‌కు నిర్ణీత సమయములో వెళ్ళదలచిరి. భోజనము చేసే వరకు ఆలస్యము అయ్యే అవకాశముండెను. నేను వచ్చి చూడగా నాకు కనిపించిన విషయమేమనగా డైనింగ్ టేబుల్ మీద మిగిలిన రొట్టె ముక్కలను ప్రోగు చేసుకొని, అక్కడ మిగిలి వున్న పప్పు, కూర తీసుకొని భోజనము ముగించుకొని నిర్ణీత సమయములో వారు మీటింగుకు వెళ్ళు లేచి నిలబడిరి. మీరెందుకు భోజనము ఆలస్యముగా తీసుకొచ్చారు, ఎందుకు ఇలా చేశారని ఎలాంటి కోపము గాని వరక్తిగాని వారి ముఖములో కనిపించలేదు. అక్కడ డిష్‌లో లేదా ప్లేట్లలో మిగిలి వున్న రొట్టె ముక్కలను పప్పుతో భుజించి వెళ్ళిపోయిరి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను వారు బాగా చదివి వుండిరి. వారు శాశ్వతంగా పుస్తకములను పఠించేవారని తెలుస్తుంది. వారు కేవలం పఠించడమే కాకుండా గణిత శాస్త్ర రూపంలో సైతం వాటిని అతి క్షుణ్ణంగా పరిశీలించేవారనుటలో తప్పు లేదు. ఒక్కొక్క విషయమును లోతుగా అధ్యయనం చేసేవారు. ఏ ఏ ప్రశ్న వచ్చే అవకాశముండునో దానిని పరిష్కరించేవారు. లేదా పరిష్కరించుటకు ప్రయత్నించేవారు. పుస్తకము చదివినప్పుడు ఒక్కొక్క వ్యాక్యమును పరిశీలించవలెనని, ఎక్కడ ఏదేని ప్రశ్న ఎదురైనచో దానిని పరిష్కరించుటకు ప్రయత్నము చేయవలెనని ఇతరులకు కూడ సూచించేవారు.

ముబారక్ సిద్ధీఖి గారిట్లు వ్రాసిరి. ఒకసారి వారు లండన్ వచ్చి యుండిరి. నేను (అనగా హుజూర్) టి.ఐ.కాలెజ్ పూర్వ విద్యార్థులతో ఒక మీటింగ్ చేయగలరని వారికి అనుమతి ఇచ్చి వుంటిని. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఇలా ఆదేశించారని వెళ్ళి నేను వారికి చెప్పితిని. కావున వారు వచ్చిరి. ఒక సుదీర్ఘ కాలము వరకు జమాఅత్ సేవలందించుటకు అల్లాహ్ తఆలా మిమ్ములను అనుగ్రహించెను. ఈ సఫలమునకు గల కారణము మాకు చెప్పండి, ఏదేని ఉపదేశము చేయండని నేను వారితో విన్నవించుకోగా బుదులగా వారిట్లు తెలిపిరి. ఒకే రహస్యము గలదు. తమ విద్య, వివేకమును శూన్యమని భావించండి. కండ్లు మూసుకొని వర్తమాన ఖలీఫా విధేయత వహించండి. విధేయత హక్కు చెల్లించుటకు నేను సాధ్యమైనంత వరకు ప్రయత్నము చేశానని మీ హృదయము సాక్ష్యమిచ్చే రీతిలో విధేయత వహించండి.

మిర్జా జవ్వాద్ గారిట్లు వ్రాసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ గారి ఒక ప్రస్తావన నాకు వినిపించేవారు. అనగా చౌధ్రీ గారికి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ గారు చెప్పిరి. దేశ విభజన కంటే ముందు జల్స సందర్భమున అధికారికంగా ఒక వారం రోజల వరకు డ్యూటీలు ఇచ్చేవారము. ఈ వారం రోజుల్లో మొత్తం ఒక్క సారి మాత్రమే రిఫ్రెష్‌మెంట్ కొరకు ఒక్క చాయె మాత్రమే లభించేది. అప్పుడు ఒక సేవకుడైన యువకుడు ఆనందముతో చాయె తీసుకొని తన గుడారమునకు వచ్చెను. లంగర్‌లో వండే భోజనమే అక్కడ వుండేది. చాయె ఒక్క సారి మాత్రమే సేవకునికి లభిస్తుండెను. తను నివాసరముంటున్న విడిదికి అతను చాయె తీసుకొని వచ్చెను. ప్రక్కనే వున్న అతిథి బహుశా నా కొరకు చాయె తీసుకొని వచ్చాడని భావించి సేవకుడు లోపలికి ప్రవేశించినప్పుడు పడుకొని వున్న అతిథి తన కొరకు చాయె తీసుకొచ్చాడని భావించి లేచి నా కొరకు చాయె తీసుకొచ్చావా? అని ప్రశ్నిస్తు అడిగెను. ఎలాంటి హావభావాలు తెలుపకుండా సేవకుడు ఆ చాయె కూడ అతిథికి ఇచ్చి వేసెను. ఖలీఫా సాలిస్ ఈ సంఘటన తెలిపి సేవకులు ఎట్టి పరిస్థితులలో త్యాగము చేసి అతిథులకు మర్యాదలు చేసేవారని డ్యూటి చేస్తున్న సేవకుల త్యాగమును తెలిపేవారు. చౌధ్రీ గారిట్లు తెలిపేవారు. చూడండి. ఒకప్పుడు మొత్తం వారం రోజులలో ఒక్క సారి రిఫ్రెష్‌మెంట్ కొరకు ఒక్క చాయె మాత్రమే లభించేది. దానిని కూడ డ్యూటి మధ్యలో త్యాగము చేయవలసి వచ్చేది. నేడు అల్లాహ్ తఆలా జమాఅత్‌ను ఆర్థికంగా ఎంతగా వరించాడనగా ప్రతి చిన్న మీటింగులో కూడ చాయె ఏర్పాటు ఒక సాధారణ విషయమైనది. కావున అల్లాహ్ తఆలా శుభములను గ్రహించవలెను. జమాఅత్ ధనమును జాగ్రత్తగా ఖర్చు చేయవలెను.

వాస్తవానికి విషయములు ఇంకా చాలా వున్నాయి. నేను కొన్నిటిని తీసుకొంటిని. చాలా సుదీర్ఘమైపోవును. ఇక్కడే ముగిస్తాను. ప్రస్తావించబడిన విషయములు, విశిష్టతలలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ప్రజలు వ్రాసిన విషయములు చాలా ఎక్కువ వుండెను. నేను వాటిని మధ్యలో నుండి తీసుకోలేక పోయాను. కొన్నిటిని నేను చదవలేక పోయాను కూడ. అసాధారణ ప్రతిభ కలిగి వుండిరి. కాని సాధారణ గుణము కలిగి వుండిరి. చాలా శ్రమించేవారు. వారితో కలిసి నేను కూడ పని చేశాను. చాలా మృదుత్వముతో పని నేర్పించేవారు. నేను నాజిర్ ఆలా, అమీర్ మఖామీగా నియమించబడినప్పుడు వారి స్థితి పూర్తిగా మారిపోయినది. చాలా వినయముతో వారు ఆ సమయము కూడ గడిపిరి. ఒక అహ్మదీగా, ఒక సేవకునిగా, బైఅత్ చేసిన వక్తిగా వారు తమ సర్వ హక్కులను ఖిలాఫత్ విధేయత, విశ్వసనీయతతో నెరవేర్చిరి. వర్తమాన ఖలీఫా ప్రతి పిలుపును, ప్రతి ఆదేశమును చాలా గంభీరముతో చూసిరి. అక్షరాల దానిని పాటించిరి. ఎన్నడు ఎలాంటి నానార్థములు తీసుకోలేదు. అలా చేయవచ్చును లేదా ఇలా చేయవచ్చునని అనలేదు.

జామిఅహ్ జూనియర్ సెక్షన్ వేరే భవనములో వుండెను. ఇది అనవసర ఖర్చు అని నేను వారికి చెప్పివుంటిని. దీని అవసరం లేనందున దీనిని జామిఅహ్ సీనియర్ సెక్షన్‌లో కలిపివేయాలని చెప్పివుంటిని. అప్పుడు వారు కొన్ని లాభములను చెప్పిరి. మరికొందరు పెద్దలు కూడ చెప్పిరి. నేను అభిప్రాయము కోరగా వారు తమ అభిప్రాయము చెప్పివుంటిరి. కాని తర్వాత నేను నిర్ణయము వెల్లడించగా వారు తక్షణమే ఎలాంటి సంకోచము లేకుండా దానిని పాటించిరి. పాటించుటకు కొన్ని రోజులు పట్టవచ్చునని నేను భావించితిని. కాని కేవలం 24 గం॥ల లోపల అన్నిటిని పూర్తి చేసి ఇదంతా చేసినామని నాకు నివేదిక పంపించిరి.

అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి వలె ఖిలాఫత్ గట్టి సహాయకులను అందించుగాక!

పరిస్థితుల గురించి కూడ దుఆ చేయండి. పాకిస్తాన్ పరిస్థితులను అల్లాహ్ తఆలా త్వరగా మార్చుగాక! అక్కడ స్వేచ్ఛగా అహ్మదీయులు తమ జీవితము గడుపుటకు అనుగ్రహించుగాక!

నేను చెప్పదలచిన రెండవ ముఖ్య విషయమేమనగా ప్రపంచములో కరోనా మహమ్మారి వ్యాపించినది. ఇంగ్లాండ్‌లో, అమెరికాలో, పాకిస్తాన్‌లో లేదా ఇతర దేశములో అహ్మదీయులు ఇందుకోసం తీసుకోవలసిన జాగ్రతలను కూడ సరిగా తీసుకోవడం లేదు. మొత్తం జాగ్రత్తలు పాటించవలెను. మాస్క్ మొదలగు వాటిని ధరించవలెను. మాస్క్ ధరించినా ముక్కు బయట వుంటుంది. ముక్కు మీద కూడ ధరించవలెను. మెడపై మాస్క్ వున్నచో దానిని ధరించుట లాభమేమిటి? ఇంకా అందరు దగ్గర దగ్గర వుంటారు. భౌతిక దూరం పాటించరు. ప్రభుత్వము నిర్ణయించిన నియమ నిబంధనలను పాటించరు. ఈ విషయములన్నిటిని మనము పాటించవలెను. లేనిచో ఈ మహమ్మారి ఇదే విధంగా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుండును. ప్రస్తుతం ప్రయాణములను తగ్గించుకొనుటకు ప్రయత్నించవలెను. అనవసర ప్రయాణములను విడిచిపెట్టవలెను. యూరప్ నుండి పాకిస్తాన్‌కు వెళ్ళేవారు సైతం జాగ్రత్తలు పాటించవలెను. ప్రస్తుతం వెళ్ళకపోవడమే మంచిది. సారాంశమేమనగా అల్లాహ్ తఆలా త్వరగా ఈ మహమ్మారిని దూరము చేయుగాక! వ్యాధికి గురైన అహ్మదీయులకు అల్లాహ్ తఆలా త్వరగా స్వస్తత ప్రసాదించుగాక! అనారోగ్యముతో బాధపడుతున్న ఇతర ప్రజలకు కూడ స్వస్థత కలిగించుగాక!

నమాజుల తర్వాత ఇన్‌షాఅల్లాహ్ చౌధ్రీ గారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును.

| **హదీస్ వాఖ్యములు** | **“ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను”**<br>**(అబూ దావూద్, కితాబుల్ మనాసిక్)** |
|---|---|

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

# జుమా ప్రసంగము

అహ్మదియ్యా జమాఅత్‌లో ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవముగా గుర్తుంచుకోవడం జరుగుతుంది. ఫిబ్రవరి 20వతేది. ఇదొక పెద్ద భవిష్యవాణి. అనేక రకాల ప్రత్యేకతలు ఆ భవిష్యవాణిలో పేర్కొనడం జరిగింది. వాటిని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దాత కుమారుడి కొరకు తెలుపడం జరిగింది.

మార్చి 1907నాటికి వారికి 18 సంవత్సరాల వయస్సు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు దైవాభిమానం అనే శీర్షికపై ఒక గొప్ప ప్రసంగం చేశారు. దానిని తరువాత కాలంలో పుస్తక రూపంలో ప్రచురించారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు డిసంబర్ 28, 1908 నాటి జల్సాలో మనం ఏ విధముగా విజయంను సాధించగలము అనే ఆంశంపై ఒక గొప్ప ప్రసంగం చేశారు. ఆ భావాలన్ని 19 సంవత్సరాల ఒక నవ యువకుడివి.

మరల 1916లో అనగా ఖిలాఫత్‌ను అధిష్టించిన రెండు సంవత్సరాల తరువాత జల్సాలో దైవ స్మరణ అనే అంశంపై ప్రసంగించారు. అందులో వారు ఎంతో ఆద్భుతముగా మనస్సును హత్తుకునే దైవ నామ స్మరణ చేయు విధానాన్నిగూర్చి తెల్పినారు. దైవ నామ స్మరణ అనగా ఏమిటి?. దాని అవసరం, అవి ఎన్ని రకాలు, వాటి వలన ఎలాంటి లాభాలు చేకూరుతాయి అనే అంశాలను తెల్పినారు.

పటియాలలో అక్టోబర్ 9, 1917 రోజున హుజూర్ రజి ఈ ప్రసంగాన్ని చేశారు. దైవ ఉనికిని, ఇస్లాం మరియు ఖుర్ఆన్ కరీం సత్యత మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజాయితి ని దేవుని సంరక్షణ లక్షణం ఆధారముగా నిరూపించారు. ఇస్లాంలో విభేధాల ప్రారంభం అనే శీర్షికతో ఒక ప్రసంగాన్ని చేశారు. ఈ ప్రసంగాన్ని వారు 1919లో మాడరన్ హిస్టోరికల్ సోసైటి లాహోర్‌లోని ఇస్లామీయ కాలేజీలో నిర్వహించిన ఒక సమావేశంలో ప్రసంగించారు. ఇది 100 పేజిల ప్రసంగం. ఆ ప్రసంగ సారంశమేమనగా, ఫిబ్రవరి 26, 1919లో మాడరన్ హిస్టోరికల్ సోసైటి ఆధ్వర్యంలో లాహోర్‌లోని ఇస్లామీయ కాలేజీలో నిర్వహించిన ఒక సమావేశంలో హుజూర్ ఈ ప్రసంగాన్ని చదువి వినిపించారు.

మరల వారు దైవఅభిష్టం (తఖ్దీరే ఇలాహి) అనే ఆంశంపై కూడ మస్జిద్ నూర్ ఖాదియాన్‌లో ఏర్పాటు చేసిన జల్సాలో ప్రసంగించారు. ఆ ప్రసంగం సారంశమేమనగా, ఇది 1919 నాటి జల్సా సాలానకు చెందిన ఘటన. ఈ తఖ్దీరే ఇలాహి కి చెందిన అంశం చాలా కష్టతరము మరియు అతి సూక్ష్మతరమైన అంశం. వారి మరో ఉపన్యాసము మలాఇకతుల్లాహ్ (దైవదూతలు) గలదు. 28 డిసెంబర్ 1920 వ తేదీన చేసినది. బైతున్నూర్‌లో రెండు రోజులు ఈ ఉపన్యాసము చేశారు. దైవదూతలు అనే ఈ అంశము ఇస్లాం ప్రాథమిక సూత్రములు, విశ్వాసులలో గలదు. ఈ అంశము చాలా సున్నితమైనను హుజూర్ ఎంతో సులభ రీతిలో విజ్ఞానవంతంగా ప్రస్తావించారు.

5 మార్చి 1921వ తేదీన లాహోర్‌లో ధర్మపు అవసరం గురించి కూడ వారొక లెక్చర్ ఇచ్చారు. అందులో కొందరు విద్యార్థుల ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. దైవ ఉనికి గురించి 1921వ సం॥లో వారొక సుదీర్ఘమైన ఉపన్యాసము చేశారు. ఈ ప్రసంగము 190 పుటలలో వ్యాపించి వున్నది.

సారాంశమేమనగా 18 సం॥ల నుండి 35 సంవత్సరముల మధ్య వయసలు వారు రచించిన విజ్ఞానవంతమైన వజ్రములలోని ఈ కొన్ని విషయములను నేను ప్రస్తావించాను. యవ్వన ఆరంభ కాలము, తర్వాత యవ్వనము. యవ్వనములోని విషయములు ఇవి. ఎలాంటి ప్రాపంచిక విద్య లేని వ్యక్తి విషయములు ఇవి. కాని భాహ్యాంతర విద్యలతో వారు పూరించబడిరి. ఇది హజ్రత్ మసీహ్ మౌఔవూద్ అలైహిస్సలాం సత్యమునకు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి సత్యమునకు కూడ ఒక సంకేతము.

పాకిస్తాన్ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అక్కడి ప్రజలకు శాంతి, సంతృప్తి, నిలకడతో కూడిన జీవితము గడుపుటకు అనుగ్రహించుగాక! వ్యతిరేకుల దాడులు, కుట్రలను తమ కరుణతో నిశనము చేయుగాక!

## సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 19 ఫిబ్రవరి 2021, (19 తబ్లీఘ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

అహ్మదియ్యా జమాఅత్‌లో ఫిబ్రవరి 20వ తేదిని ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి దినోత్సవముగా గుర్తుంచుకోవడం జరుగుతుంది. కావున ఈ అంశంపై నేడు నేను కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించెదను. రేపు ఫిబ్రవరి 20వతేది. ఇదొక పెద్ద భవిష్యవాణి. అనేక రకాల ప్రత్యేకతలు ఆ భవిష్యవాణిలో పేర్కొనడం జరిగింది. అవి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాగ్దాత కుమారుడి కొరకు తెలుపడం జరిగింది. వాటిని అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు తెల్పినాడు. వాటిలో నుండి నేను ఈ రోజు అతంర్గత బహిర్గతల విద్యలతో నిండియుండును అనే అంశంపై హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు రచనల నుండే సేకరించి మీ ముందు ప్రస్తావించెదను. ఈ ఆంశంలో అతడు చాలా తెలివైనవాడు, చురుకు దనం గలవాడు అనే లక్షణం కూడ బహిర్గతమవుతుంది. (ఆయినా కమాలాతే ఇస్లాం, రుహాని ఖజయిాన్, సంపుటి 5, పుట 647).

ప్రాపంచిక విద్య చాలా తక్కువగా ఉన్నప్పటికి అల్లాహ్ తాలా వారిరజికు అంతర్గత బహిర్గత విద్యలను అనుగ్రహించెను. ఎందుకనగా వారు రజి కేవలం ప్రాథమిక స్థాయి వరకే విద్యను అభ్యసించారు. ఈ విషయాన్ని స్వయముగా వారే అనేక సందర్భములలో తెల్పినారు. అంత తక్కువ స్థాయిలో విద్య నభ్యసించిన్నప్పటికి అల్లాహ్ తాలా వారిని గొప్ప విజ్ఞానవంతుడిగా తీర్చిదిద్దినాడు. వారికి ఎంతటి విజ్ఞానం ఉన్నదనగా వాటిని గూర్చి తెలుపడం కన్న ఒక విధముగా వాటిని పరిచయం చేయాలనుకున్న కూడ ఒక జుమా సరిపోదు. వారి విజ్ఞానంను పరిచయం చేయడానికి జుమా ప్రసంగాల ఒక పరంపరనే కొనసాగించవలసి ఉంటుంది. కావున అన్నింటిని ప్రస్తావించడం సాధ్య ంకాదు. కాని పరిచయం కోసమైన ప్రస్తావించడం కోసం నేను వారి ఉపన్యాసాల నుండి మీ ముందు కొన్ని అంశాలను సంక్షిప్తముగా ప్రస్తావించెదను. లేదా ఆయా అంశాల ముఖ్యవిషయాలను సారంశముగానైన ప్రస్తావించుటకు ప్రయత్నించెదను. హుజూర్ రజియల్లాహ్ తాలా అన్‌హు విద్యా విజ్ఞానంకు చెందిన కొన్ని అంశాలను మీ ముందు ప్రస్తావించెదను.

వారి ఉపన్యాసాలు, ఆంశాలు, రచనలు, దైవ ఏకత్వం, దేవదూతల వాస్తవికత, ప్రవక్తల స్థాయి, వైభవం, హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి, ఘనత, వైభవం, ఇతర ఆధ్యాత్మిక అంశాలు, మరియు ముసల్మానుల ఆధ్యాత్మిక మరియు రాజకీయ స్థితులలో మార్గదర్శకాలు, ఇస్లాం యొక్క వ్యవస్థీకరణ, ఆర్థిక వ్యవస్థ, ఇస్లాం చరిత్ర, ఆ కాలపు సమస్యలు, వాటి పరిష్కారాలు, వారి కాలంనాటి మరియు వారి శతాబ్దానికి చెందిన సమస్యలు, వాటిలో నుండి కొన్ని నేటికి అలాగే కొనసాగుచున్నాయి. వారి ఆలోచనలను, ఆ నాటి పరిస్థితులను అధ్యాయణం చేసి నేటి సమస్యలకు పరిష్కారమును కూడ కనుగోనవచ్చును. అనేక శీర్షికలపై ఈ అంశాలు గలవు. నేను ముందుగా తెల్పినట్లుగా వారి జుమా ప్రసంగాలు గాని, ఉపన్యాసాలను గాని పూర్తిగా పరిచయం చేయలేము. కావున కొన్ని అంశాలను మాత్రం మీ ముందు ప్రస్తావించెదను. నేను ప్రస్తావించబడుచున్న అంశాలు కూడ వారి యుక్త వయస్సు కాలానికి చెందినవి. 16, 17 సంవత్సరాల నవయువకుడు, ఎలాంటి ప్రామాణికమైన ప్రాపంచిక విద్యాభ్యాసం లేకున్నప్పటికి విస్తుపోవునట్లుగా క్రొత్త క్రొత్త అంశాలను తెలియజేసేవారు. వారు 17 సంవత్సరాల వయస్సులో ఒక జల్సాలో దైవ ఏకత్వంను గూర్చి ఒక ప్రసంగం చేశారు. ఆ ప్రసంగాన్ని హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ అవ్వల్ రజియల్లాహు తాలా అన్‌హు కూడ ప్రశంసించారు. పూర్తిగా నూతనత్వంతో నిండి యున్నది అని తెల్పినారు.

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పుట 40).

మొత్తానికి వారు 16, 17 సంవత్సరాల వయస్సులో లేదా 18 సంవత్సరాల వయస్సు నుండి 34, 35 సంవత్సరాల వయస్సు వరకు వారి యవ్వన దశకు చెందిన లేదా ప్రారంభ యుక్త వయస్సుకు చెందిన విజ్ఞాన,వివేక ఖజానాలను తెలియపర్చుతాను. ఆ మధ్య కాలంలో వారు చేసిన ప్రసంగాలలో 50% కూడ నేను పరిచయంగా ప్రస్తావించలేక పోవుచున్నాను. బహుశా అంతకు మించి కూడ తక్కువగా ప్రస్తావించ వచ్చును. ఆ తరువాత కూడ వారు చాలా వయస్సును పొందారు. అల్లాహ్ తాలా నుండి విజ్ఞాన, వివేకాల ముత్యాలను పొంది ప్రపంచంలో వెదజల్లినారు.

మార్చి 1907నాటికి వారికి 18 సంవత్సరాల వయస్సు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు దైవాభిమానం అనే శీర్షికపై ఒక గొప్ప ప్రసంగం చేశారు. దానిని తరువాత కాలంలో పుస్తక రూపంలో ప్రచురించారు. ఆ వ్యాసం ద్వారానే అల్లాహ్ తాలా వారికి యుక్త వయస్సులోకి అడుగు పెడుతున్న సమయంలోనే ఎంతగా అంతర్గత, బహిర్గత విద్యలను నేర్పించాడో మనకు అర్థమవుతుంది. వారు ఇలా తెల్పినారు: అల్లాహ్ తాలా మానవులను అభిమానించుకోవడం కోసమే పుట్టించాడు. అతడు పుట్టించడం గల కారణం, ఉద్దేశం ఏమిటనగా మానవుడు దేవుని ప్రేమతో నిండిపోవాలి. శాశ్వత జీవితాన్ని ప్రసాదించు ఆ సముద్రంలో ఎల్లప్పుడు ఈదుకుంటూ ఉండాలి. శాశ్వత జీవితం ఏమిటి? పరలోక జీవితం. అభిమానం దోరణి వలనే మానవుడు పాపముల నుండి రక్షించబడుతాడు. ఆధ్యాత్మిక స్థాయిలో ప్రగతి చెందుతాడు. అభిమానవమే దేవున్ని గుర్తించుటకు మూలము అవుతుంది. అభిమానం లేకుండా మానవుడు దేవుని వాస్తవ్యాన్ని, పరిజ్ఞానాన్ని తెలుసుకోలేడు. మరల వారు ఇలా తెలిపారు: కావున తప్పనిసరి విషయమేమనగా, మనం పాపముల నుండి రక్షించబడుటకు, తమ ఆధ్యాత్మిక స్థాయిని పెంచుకొనుటకు మనం మన అనుబంధాన్ని అల్లాహ్ తాలాతో పటిష్టం చేసుకోవాలి. మనం దేవుని సాన్నిహిత్యంను పొందుటకు కావలసిన ప్రేమాభిమానాలను, స్వచ్ఛతను

మనస్సులో ఏర్పర్చుకోవాలి. ప్రపంచం వెలుగును ఆకర్శించునట్లుగా మనం ఒక సూర్యుని వలే మారాలి. ఆ తరువాత వారు అనేక అన్యమతాలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు: దేవుడు ఒక్కడే అయినను ప్రతి మతస్తులు అతని ఉనికిని భిన్న రూపంలో ప్రదర్శిస్తారు. ఈ క్రమంలో వారు యూదులు, క్రైస్తవులు, హిందువులు, ఆర్యుల దేవుళ్ళను గూర్చి వారి విశ్వాసాలను గూర్చి తెలియజేశారు. అంతేగాకా ఇలాంటి లక్షణాలు గల దేవుడు మానవ ఆరాధనలకు అర్హుడు కాదని కూడ నిరూపించారు. మరల వారు ఇస్లాం బోధనలను ప్రస్తావించుతూ ఇస్లాం ప్రవేశ పెట్టు దేవుడే అన్ని ప్రత్యేకతలకు, సౌందర్యాలకు కేంద్ర బింధువు అని నిరూపించారు. అంతేగాకా మానవుడు అభిమానించుటకు, ఆరాధించుటకు అతడు ఒక్కడే అర్హుడు అని కూడ నిరూపించారు. నేను ముందుగా తెల్పినట్లుగా, దేవుడు అందరికి ఒక్కడే అని నిర్ధారణ అయిపోయింది. కాని అన్యమతస్థులు దేవుని ఉనికిని గూర్చి చెప్పు విషయాల కంటే వాటికి భిన్నముగా ఇస్లాం ప్రవేశపెట్టునట్టి దైవత్వమే సరైనదని, దాని ద్వారానే దేవుని అభిమానం హృదయాలలో నాటుకుంటుందని నిరూపించారు. మరల వారు దేవుని విశిష్టతలను గూర్చి ప్రస్తావించుతూ మరే ఇతర మతంలో దేవుని విశిష్టతలు ఇంతగా పేర్కొనలేదని, ఇస్లాం ప్రస్తావించిన విశిష్టతలు, ప్రత్యేకతలను ప్రస్తావించుటలో మరే మతం పాలుపంచుకోలేదని తెలిపారు. చివరికి వారు ఇస్లాం యొక్క దేవుడు సజీవ దేవుడని నిరూపించుటకు కేవలం ఇస్లాం యొక్క దేవుడే దైవవాణి, సువార్త వాణుల ద్వారా ఏ విధముగానైతే గతంలో మార్గదర్శనం చేశాడో నేటికి మానవులకు మార్గదర్శనం చేస్తున్నాడు అని తెల్పినారు. ఇదే సజీవ దేవుని ప్రత్యేక విశిష్టత. మరల వారు ఇలా వ్రాసారు: చివరిలో ఇప్పుడు నేను నా ప్రసంగం చివరకు చేరుకున్నాను. ఎందుకనగా అన్య మతస్తుల దేవుడు అభిమానించుటకు అర్హుడు కాదు, వారి బోధనలు కూడ ప్రామాణిక రహితమే. మానవుడు వాటిని అనుసరించలేడు. మొత్తానికి మరల వారు ఇలా వ్రాసారు: ఇస్లాం బోధనలు మానవ స్వభావానికి అనుగుణముగా ఉన్నాయి. దేవుడు సర్వశక్తి వంతుడు. అన్ని లోపాల నుండి పవిత్రుడు. అంతేగాకా ఇస్లాం తెల్పినటు వంటి అతి గొప్ప విశిష్టత ఏమిటనగా, అతన్ని అభిమానించే వారికి అతడు వెంటనే సమాధానం ఇవ్వడు, ముందు పరిక్షించి చూస్తాడు, ఆ తరువాత సంభాషణ ల పరంపర కొనసాగిస్తుంటాడు. ఈ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. అల్లాహ్ తాలా ముందుగానే సమాధానం ఇవ్వడు, ముందు అతడు మానవులను పరీక్షించి చూస్తాడు, ఆ పరిక్షలో ఉత్తీర్ణులైన తరువాతనే అతడు సంభాషణల పరంపరను కొనసాగిస్తుంటాడు. అతని అభిమానపు అగ్ని, అతనిని అభిమానించే వారిలో ఉన్నటు వంటి అగ్ని వారిలోని అన్ని రకాల కోరికలను దహించి వేస్తుంది. కావున తన సంతృప్తి కరమైన సంభాషణలతో వారిని చల్లబర్చును. సమాధానం రానందున ఏర్పడునటువంటి చింతనను, ఆవేధనను దూరం చేస్తుంటాడు. అలా అభిమానం ఇంకా పదునెక్కుతుంది. వారి మనస్సులో ఒక ఉద్రేకం పుట్టుకొస్తుంది. వారు ఇంకా దేవుని సాన్నిహిత్యం పొందుటకు ప్రయత్నించెదరు. అలా వారు ముందుకు వెళ్ళుతూ వెళ్ళుతూ ఏ స్థాయికి చేరుకుంటారు అనగా, ఒక దశలో అల్లాహ్ తాలా అంత మిన్ని వ అనా మిన్కా అని ప్రకటిస్తుంటాడు. అనగా నీవు నా వాడివి, నేను నీ వాడిని. అనగా నా పేరు ప్రపంచంలో నీ వలన మారుమ్రోగుతుంది. నా వలన నీకు గౌరవం లభిస్తుంది. వాస్తవానికి కూడ దేవుని పేరులో ఉన్నటు వంటి వైభవాన్ని అలాంటి వారే ప్రపంచంలో బహిర్గతపరుస్తారు. వారు అభిమానపు సముద్రంలో ఈత కొడుతూ ఉంటారు, వారు దేవున్ని ప్రేమిస్తున్నందున వారికి గౌరవం దక్కుతుంది. మరల వారు ఇలా వ్రాసారు. నేను దైవాభిమానం అనే పదాన్ని ఎంతగా ఆలోచించాననగా, ఎంతో గొప్ప ఆరాధ్యదైవం అని ఎంతో స్వచ్ఛమైన అనుభూతి, అభిమానం మనస్సులో జనిస్తుంది. మన మనస్సులో ప్రకాశించునట్లుగా, మన మేథస్సులు వెలుగొందునట్లుగా మార్గదర్శనం చేయునట్టి ఒక గొప్ప అనుగ్రహం వైపు ఇస్లాం ధర్మం మనకు మార్గదర్శనం చేసింది. ఇస్లామీయ బోధనలు మన మనోగాయాలకు ఔషదముగా పని చేస్తాయి. ఒకవేళ ఇస్లాం ధర్మమే లేకున్నచో దేవుని ప్రమాణం! సత్యాన్వేషకులు ప్రాణాలు కోల్పోయేవారు. అభిమాన ఉత్సాహం కల్గియున్న వారి నడుములు విరిగిపోయేవి. అభిమానం ఒక అసాధ్యామైన కారణం అనబడేది. దానిని ఒక ఊహజనకంగా గుర్తుచేసుకునేవారు. ఎందుకనగా ప్రజలు మనం అభిమానించే ఉనికియే లేదని గుర్తించినచో వారు ఆ ఉనికిని అనుమానించడం తప్ప మరేమి చేయుదురు. దేవుడు ఇస్లాం వంటి ఒక ధర్మమును ప్రజలను అనుగ్రహించి భాదాతప్త హృదయాలకు మనశ్శాంతిని సమకూర్చాడు. గాయపడిన యదలకు ఔషదాలను అందించాడు. ఒకే దేవుడిని ఆరాధించే వ్యక్తి అతడు అభిమానించే ఉనికి అణువణువను చూస్తాడు అని, మనస్సులోని భావాలను అర్థం చేసుకోగలడని, వింటాడు, మాట్లాడుతాడు, తనను అభిమానించేవారికి ప్రతిఫలమును ఒసంగుటకు కూడ అతడు శక్తి మంతుడు అని గ్రహించినచో ఆ సమయంలో అభిమాని హృదయంలో ఆనందం వెల్లివిరుస్తుంది. ఒక ప్రత్యేక అనుభూతిని పొందుతాడు. అనగా మానవుడు ఆనందంను, ఒక ప్రత్యేక అనుభూతిని పొందుతాడు. (తారుఫ్ కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 2-4)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు డిసంబర్ 28, 1908 నాటి జల్సాలో మనం ఏ విధముగా విజయంను సాధించగలము అనే ఆంశంపై ఒక గొప్ప ప్రసంగం చేశారు. ఆ భావాలన్ని 19 సంవత్సరాల ఒక నవ యువకుడివి. హుజూర్ ఇన్నల్లాహాష్తరా మినల్ మోమినీనా అన్ఫుసహుం వ అమ్వాలహుం బిఅన్నలహుం జన్నత ...వబష్షిరుల్ మోమినీన్ అనే తౌబహ్ ఆధ్యాయపు 111 మరియు 112వ సూక్తులను పారాయణం చేసి ఆ తరువాత ఇలా తెల్పినారు: దేవుడు నన్ను ఎందుకు పుట్టించాడు అని ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలి. ఒక రోజున మరణించును. ప్రతి ఒక్కరు ఒక రోజున తప్పకుండా మరణించెదరు. కావున మరణించిన తరువాత ఏం జరుగుతుంది? అని చూసుకోవాలి. మానవుడు ఈ కొన్ని రోజుల జీవితం కొరకు ఇంతగా ప్రయత్నించినప్పుడు, జీవన ప్రణాళికలను రూపొందించుకన్నచో అనంతమైన జీవితం కొరకు ఎలాంటి ప్రయత్నం అవసరమే లేదా?. అనగా పరలోక జీవితం అనంతమైనది. అందకోసం ఎలాంటి ప్రయత్నం చేసుకోకూడదా?. అందుకోసం మనం ఎలాంటి ఏర్పాటు చేసుకోకూడదా?. ఇది చాలా ముఖ్యమైన ప్రశ్న. ఖుర్ఆన్ కరీం బోధనలను అనుసరించి ఇందుకు సమాధానంను ఇచ్చారు. మానవుడు చిన్న పాటి వ్యాపారం చేసిన కూడ చాలా జాగ్రతలు తీసుకుంటాడు, ఎల్లప్పుడు తనకు ప్రయోజనాన్ని చేకూర్చునట్టి వస్తువునునే కొనుగోలు చేస్తుంటాడు. కావున మానవుడు తనకు లక్షలలో కాకుండా కోట్లలో కాకుండా, అపరిమితమైన ప్రయోజనాన్ని చేకూర్చు వ్యాపారంను చేసుకోక పోవడం చాలా విచారకరం. మర్ఖుల ఖుర్ఆన్ కరీంను ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు. తనమరణం తరువాత పనికి వచ్చునట్టి ధనం ను ప్రోగుచేసుకోవాలి గాని, తన వారసులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ నాశనం చేయు ధనంను కాదు. కాని ఈ ప్రాపంచిక సంపదను వారసులు నాశనం చేయుదురు. కాని వారు ఖుర్ఆన్ బోధనల ప్రకారం వ్యాపారం చేసినచో ఫలితముగా వారు లాభంను పొందగలరు. వారి తరువాత కూడ వారి సంపదను ఎవరు నాశనం చేయలేరు. మరణించిన తరువాత అతనికే పనికి వస్తుంది. మరల వారు ఇలా తెల్పినారు: ఇలాంటి వ్యాపారులకు అల్లాహ్ తాలా స్వయముగా ఖజాన పర్యవేక్షకుడిగా మారిపోతుంటాడు. దేవుడు ఒక ఖజానాకు పర్యవేక్షకుడిగా ఉన్నచో అతనికి ఇతరుల అవసరం ఎందుకు?. ఇలా దేవునితో వ్యాపారాలు చేయుటకు, అతని సైన్యంలో చేరుటకు ధైర్యం కావలెయును. అప్పుడు వారు తమ ప్రాణాలను కేవలం మాట పూర్వకముగానే కాకుండా ఆచరణ పూర్వకముగా దైవ మార్గంలో అర్పించుటకు సిద్ధముగా ఉంటారు. హుజూర్ ఇలాంటి వ్యాపారాలను చేయువారికి ఉదాహరణగా హజ్రత్ మూసా అలైహిస్సలాం మరియు ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విజయాలను, సఫలీకృతాలను గూర్చి ప్రస్తావించారు. ఏ విధముగా అల్లాహ్ తాలా వారికి తమ శత్రువులపై విజయాన్ని ప్రసాదించాడు. ఆధికారాన్ని అందించాడు. ఈ వ్యాపారం చేయుటకు కొన్ని నిబంధనలు కూడ ఉన్నాయి. మొదటిది మానవుడు ఎల్లప్పుడు తన పాపాములకు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. ప్రాయశ్చిత్తం చేసుకుంటూ తమ పాపాలను త్రుప్పును కడిగి వేసుకోవాలి. రెండవది: అల్లాహ్ తాలాతో పటిష్టమైన అనుబంధాన్ని పెంచుకోవాలి. అందుకోసం ఆరాధనల వైపు శ్రద్ధను కనబర్చాలి. మూడవది: దేవుని ఉపకారములను గుర్తుచేసుకుంటూ ఎల్లప్పుడు దేవుడిని స్తోత్రించాలి. కృతజ్ఞతలు తెలియపర్చాలి. నాలుగవది ఏమిటనగా: మంచిని ప్రోత్సహించాలి. ఐదవది: దేవుని హద్దులను కాపాడాలి. అల్లాహ్ తాలా నిర్ధేశించిన హద్దులను దాటకూడదు. అందకు లోబడియే నడుచుకోవాలి. స్వచ్ఛమైన విశ్వాసి సఫలీకృతుడై, విజయాన్ని సాధించును. దేవుని నుండి శుభవార్తలను పొందును. ఆయా నింబంధనలపై ఆచరించు స్వచ్ఛమైన విశ్వాసి విజయాలను సాధిస్తూ, సఫలీకృతులౌవుతారు. ఆపై దేవుని నుండి శుభవార్తలను పొందుతారు. (తారుఫ్ కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 6-7)

మరల 1916లో అనగా ఖిలాఫత్‌ను అధిష్టించిన రెండు సంవత్సరాల తరువాత జల్సాలో దైవ స్మరణ అనే అంశంపై ప్రసంగించారు. అందులో వారు ఎంతో ఆద్భుతముగా మనస్సును హత్తుకునే దైవ నామ స్మరణ చేయు విధానాన్నిగూర్చి తెల్పినారు. దైవ నామ స్మరణ అనగా ఏమిటి?. దాని అవసరం, అవి ఎన్ని రకాలు, వాటి వలన ఎలాంటి లాభాలు చేకూరుతాయి అనే అంశాలను తెల్పినారు. వారు ఆ ప్రసంగంలోనే నేటి కాలపు సూఫీల వంటి వారి దైవ నామ స్మరణలను గూర్చి , వారి విధానాల గురించి, వారి ఆచారాలను గూర్చి తెల్పుచూ వాటి వలనే వారు దేవుని సాన్నిహిత్యం పొందకూండా పోతున్నారు అని తెలిపారు. స్మరణ నాలుగు రకాలుగా ఉంటుందని వారు తెలిపారు: మొదటి స్మరణ నమాజ్, రెండవ స్మరణ ఖుర్ఆన్ పారాయణం చేయడం, మూడవ స్మరణ దేవుని గుణగణాలను తెలియజేయడం, వాటిని పదే పదే గుర్తుచేసుకోవడం, వాటిని స్వీకరించడం, వాటిని వివరణాత్మకముగా తమ నోటితో వివరించడం, నాలుగవ స్మరణ దేవుని విశిష్టతలను, వేరుగా ఏకాంతంలో గుర్తు చేసుకుంటూ అర్థం చేసుకోవాలి. ప్రజలకు కూడ వాటిని గూర్చి తెలుపాలి. ఈ క్రమంలోనే వారు దైవ నామ స్మరణను ఆమోధింప జేసుకొను విధానంను, స్మరించుకొనుటకు ప్రత్యేకమైన సమయాన్ని గూర్చి కూడ తెలిపారు. ఎలాంటి సమయాలలో, ఏ విధముగా స్మరించుకోవాలో తెలిపారు. ఆ ప్రసంగంలోనే వారు మహ్మూద్ స్థాయి వరకు తీసుకవెళ్ళునట్టి స్మరణను గూర్చి అనగా తహాజ్జుద్ నమాజ్‌ను గూర్చి తెలుపుచూ క్రమం తప్పకుండా సలుపవలెనని సూచించారు. తహాజ్జుద్ నమాజ్‌ను మనం ఏ విధముగా క్రమం తప్పకుండా క్రమబద్ధముగా చదువగలం అనే అంశంపై సుమారు 12 రకాల విధానాలను తెలియజేశారు. అదే విధముగా నమాజ్‌లో ఏకాగ్రతను అలవర్చుకోవడం కోసం ఖుర్ఆన్ మరియు అహ్దీస్‌లను ఆధారం చేసుకొని సుమారు 22 విధానాలను తెల్పినారు. ఆ తరువాత ప్రసంగం చివరిలో హుజూర్ అన్వర్ దైవనామ స్మరణ యొక్క 12 లాభాలను తెలియజేశారు. (తారుఫ్ కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 15-16)

ఆ ప్రసంగం మధ్యలో ఒక అద్భుత ఘటన చోటు చేసుకుంది. ప్రసంగిస్తున్న సమయంలో ఒక అహ్మదీయేతర సూఫీ అక్కడ కూర్చొని ఆ ప్రసంగాన్ని వింటు వచ్చాడు. వారు కూడ జల్సాలో పాల్గొనుటకు వచ్చారు. వారు ఒక చిట్టి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజికు పంపించారు. మీరు తెల్పుచున్నటు వంటి ప్రత్యేక విధానాలు ఒక్కొక్క సూఫీలు సుమారు 10 సంవత్సరాల వరకు సేవలు పొందిన తరువాత అనుచరులకు తెలియజేస్తారు. వారికి సేవ చేస్తూ 10 సంవత్సరాలు ఉన్నచో అలాంటి సేవకులకే ఇలాంటి విషయాలు చేప్పేవారు. కాని మీరు ఒకే సమయంలో అన్ని విషయాలను తెల్పుచున్నారు. మీరు ఒక సమావేశంలో రహస్యాలన్నింటిని కూలంకుశంగా తెలియపర్చుతున్నారు , ఇలా అద్భుతాన్ని సృష్టిస్తున్నారు అని విన్నవించుకున్నారు. (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పుట 195).

అల్లాహ్ తాలా యొక్క దైవ సంరక్షణ లక్షణం ఈ ప్రపంచమంతటిని కాపాడు కుంటూ వస్తుంది. పటియాలలో హుజూర్ (రజి) ఈ ప్రసంగాన్ని చేశారు. ఆ ప్రసంగ సారాంశం ఈ విధముగా గలదు: పటియాలలో అక్టోబర్ 9, 1917 రోజున హుజూర్ రజి ఈ ప్రసంగాన్ని చేశారు. దైవఉనికిని, ఇస్లాం మరియు ఖుర్ఆన్ కరీం సత్యత మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నిజాయితి ని దేవుని సంరక్షణ లక్షణం ఆధారముగా నిరూపించారు. ఈ క్రమంలో హుజూర్ ఇలా తెలిపారు: దేవుని విశిష్ట లక్షణాలు అతని ఉనికికి నిదర్శనాలు. అట్టి దైవ విశిష్టతలను పరిశీలించి చూసినచో, ఎల్లప్పుడు బహిర్గతము అయ్యే అట్టి అంత్యంత గొప్ప శక్తులను వీక్షించినచో తప్పకుండా విజ్ఞాన వంతుడు, దయామయుడు, కరుణామూర్తి వంటి ఒక గొప్ప ఉనికి ఉన్నదని స్వీకరించవలసి ఉంటుంది. ఆపై హుజూర్ సూరహ్ ఫాతిహా అధ్యాయములో పేర్కొనబడిన నాలుగు విశిష్ట లక్షణాలను గూర్చి వివరముగా తెలిపారు. ఆ నాలుగు విశిష్టతలే మిగిలిన అన్ని విశిష్టతలకు సారంశమని కూడ తెలిపారు. వీటిని గూర్చి ఆలోచించినచో మానవుడు

అపనమ్మకాల నుండి చేడు పనుల నుండి కాపాడబడుతాడు. ఉదా॥ సకల లోకాలను సంరక్షించు లక్షణమే ఉన్నది. అల్లాహ్ తాలా యొక్క ఈ సంరక్షణ లక్షణం ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని జీవరాశులపై కూడ సమానంగా పని చేస్తుంది. ప్రతి ఒక్కటి అతని సంరక్షణ లక్షణం నుండి ప్రయోజనం పొందుతున్నది. కావున దేవుడు సకల లోకాలను పోషించువాడు అనే విషయం తప్పకుండా స్వీకరించవలసి ఉంటుంది. ఏ దైవమైతే మానవుని శారీరక ఎదుగుదల మరియు ఉన్నత స్థాయిలను అధిగమించు మార్గాలను సృష్టించినడో అదే విధముగా మానవుని ఆధ్యాత్మిక జీవితానికి కూడ అనుకూలమైన సామాగ్రిని సృష్టించినాడు. అవి శారీరక సామాగ్రి కంటే చాలా విలువైనవి. మరల ఇలా తెలిపారు: వ ఇన్ మిన్ ఉమ్మతిన్ ఇల్లా ఖలాఫిఅ నజీరా (ఫాతిర్ :25) అనగా ప్రతి జాతిలో అల్లాహ్ తాలా యొక్క ప్రవక్తలు అవతరించారు. వారు మానవుని క్రమశిక్షణ మరియు ఆధ్యాత్మిక సంరక్షణ, ప్రగతికి చెందిన సామాగ్రిని సమకూర్చుతూ వచ్చారు.

చివరిలో అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ను అవతరింపజేశాడు. వారు ఈ ప్రపంచంలో ఉన్నటు వంటి అన్ని జాతులు, మతాలకు, కాలముల సంస్కరణల కోసం అవతరింపబడ్డారు. హుజూర్ (స) ద్వారానే ధర్మశాస్త్రము సంపూర్ణం చేయబడింది, కావున హుజూర్ (స) ఇలా తెలిపారు: ఇకపై నా తరువాత దేవుని నుండి సంభాషణల పరంపరను పొందుతూ ప్రజలకు ఈ ధర్మశాస్త్రమునకు అనుకూలముగా బోధిస్తూ వారిని దేవునితో జోడించు దైవజనులు వస్తూ ఉంటారు. కావున అల్లాహ్ తాలా నేటి కాలంలో కూడ తన సంరక్షణ లక్షణమును ప్రదర్శిస్తూ హజ్రత్ మిర్జా గారిని అవతరింప జేశారు. వారు అల్లాహ్ తాలాతో సంభాషణలు కొనసాగుచున్నాయని, దైవ ప్రాణుల సంస్కరణ బాధ్యతలు అప్పగించబడ్డాయని వాగ్దానం చేశారు. వారి భవిష్యవాణులను పూర్తి చేయు క్రమంలో దేవుని సహాయ లక్షణం బహిర్గతమైనది. సజీవ సంకేతాలు వారి వాగ్దానాల సత్యనిదర్శనానికి సాక్షముగా నిలిచాయి. చివరిలో హుజూర్ అన్వర్ ఇలా తెలిపారు: ఇస్లాం ధర్మము ఒక్కటే సజీవ దేవున్ని ప్రవేశపెట్టుతుంది. ఈ ధర్మములోనే జీవితపు ఆనవాళ్ళు మనకు లభిస్తుంటాయి. దేవుడు గతంలో ఎలా తన దాసుల ఆధ్యాత్మిక ప్రగతికి బాటలు వేసాడో నేడు కూడ అదే విధముగా బాటలు వేస్తున్నాడు. అతడు చూపించిన మార్గములో నడిస్తూనే నేటి నుండి వేలాది సంవత్సరాల క్రితం పొందిన బహుమతులను, ప్రయోజనాలను మనం నేడు కూడ పొందవచ్చును అని తెలిపారు.

(తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 4-5)

మరల వారు ఇస్లాంలో విభేధాల ప్రారంభం అనే శీర్షికతో ఒక ప్రసంగాన్ని చేశారు. ఈ ప్రసంగాన్ని వారు 1919లో మార్టిన్ హిస్టోరికల్ సోసైటి లాహోర్‌లోని ఇస్లామీయ కాలేజీలో నిర్వహించిన ఒక సమావేశంలో ప్రసంగించారు. ఇది 100 పేజీల ప్రసంగం. ఆ ప్రసంగ సారంశమేమనగా, ఫిబ్రవరి 26, 1919లో మాడరన్ హిస్టోరికల్ సోసైటి ఆధ్వర్యంలో లాహోర్‌లోని ఇస్లామీయ కాలేజీలో నిర్వహించిన ఒక సమావేశంలో హుజూర్ ఈ ప్రసంగాన్ని చదువి వినిపించారు. సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ గారు చరిత్ర ప్రోఫేసర్ గారి అధ్యక్షతలో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆ కాలంలో అబ్దుల్ ఖాదిర్ గారే పేరు గాంచిన మరియు ప్రముఖ చారిత్రక ప్రోఫేసర్, కాని వీరు అహ్మదీయులు కారు. వారి అధ్యక్షతనే ఈ సమావేశం నిర్వహించబడింది. ఈ వ్యాస ప్రాధాన్యతను గూర్చి తెల్పుచూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: ఇస్లాంలో విభేధాల పరంపర కు పునాది ఆ౯ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన 15 సంవత్సరాలకు పడింది. ఆ తరువాత కాలంలో ముసల్మానులలో ఆరోపణలు, అభ్యంతరాల పరంపర పెరిగిపోతూ వచ్చింది. ఆ కాలపు చరిత్రయే చాలా అంధాకారపు తెరల చాటున దాచుకున్నది. ఇస్లామీయ శత్రువుల దృష్టిలో ఆ కాలము ఒక చెడు మచ్చ లాంటింది. ఇస్లాం మిత్రులకు కూడ తల తిరుగు ప్రశ్నల కాలము. చాలా తక్కువ మంది మాత్రమే ఆ కాలపు అంధాకారపు తెరల నుండి సురక్షితముగా బయటపడినట్లు తెలుస్తుంది. బహుశా వారు తమ ఉద్దేశంలో సఫలీకృతులై ఉండవచ్చును. కావున నేడు నేను మీ ముందు ఆ కాలపు విషయాలను గూర్చి ప్రస్తావించదలిచాను. ఆ తరువాత హుజూర్ చేసిన ప్రసంగంలో హితోపదేశాలు, పరిశోదనలు గలవు. ఆ ప్రసంగపు సారంశమేమనగా, ఇస్లాంలో విభేధాలకు కారకులు గొప్ప గొప్ప అనుచరులు అనే విషయం అసత్యం. హుజూర్ తమ ప్రసంగంలో హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ ప్రారంభ కాలపు స్థితిగతులను, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో హజ్రత్ ఉస్మాన్ రజి గారికి ఎలాంటి స్థాయి గౌరవాలు ఉండేవి. ఉపద్రవం ఎక్కడి నుండి పుట్టుకొచ్చింది. ఖిలాఫతే ఇస్లామీయ ఒక ధార్మిక వ్యవస్థ అని, అనుచరులను గూర్చిన చెడు అభిప్రాయాలు కల్పితమేనని మొ॥ అనేక అంశాలను ప్రస్తావించారు. ఆయా ఉపద్రవాలకు కారకులు, హజ్రత్ ఉస్మాన్ రజి కాలంలో అవి తలెత్తుటకు గల కారణాలు, కారకులను గూర్చి కూడ తెలిపారు. ఉపద్రవ మూలకారకుడైన అబ్దుల్లాహ్ బిన్ సబా జీవిత సత్యాలు, ఆ కాలంలో కూఫా, బస్రా, సిరియా మరియు ఆ ప్రాంతాలలో నివసించే ప్రజల మానసిక తత్వాలను గూర్చి కూడ వివరముగా తెలిపారు. హజ్రత్ ఉస్మాన్ రజి తమ అభిష్టం మేరకే ఉపద్రవాలకు కారకులైన వారిని అధికారులుగా నియమించారని కూడ ఆరోపణలు చేస్తుంటారు. ఈ అంశంలో హుజూర్ తమ అభిప్రాయమును తెల్పుచూ ఇలా అన్నారు. మొత్తానికి వాస్తవాన్ని తెలుసుకొనుటకు పంపబడిన వారు చాలా గొప్ప వ్యక్తిగలవారు, వారికి ఆయా ప్రాంతాల వారికి ఎలాంటి సంబంధం లేనివారు. వారి పరిశోధనలపై ఎవరికి కూడ ఎలాంటి అభ్యంతరాలు లేకుండెను. కావున ఆ ముగ్గురు అనుచరులు మరియు వారితో పాటు పంపబడిన ఇతర వ్యక్తులు అనగా హజ్రత్ ఉస్మాన్ రజి వివిధ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను తెలుసుకొని రమ్మని పంపినారు. కావున మరల ఇలా తెలిపారు: ఆ ముగ్గురు అనుచరులు మరియు వారితో పంపబడిన ఇతర వ్యక్తులు అందరు కలసి సామ్రాజ్యం మొత్తం శాంతి సామరస్యములతో ఉన్నదని ఎలాంటి అల్లరులు, అలజడులు లేవని, అధికారులు కూడ న్యాయబద్ధముగా, ధర్మ బద్ధముగా పాలిస్తున్నారని ఏకాభిప్రాయంతో నివేధికను ఇచ్చిన తరువాత మరెలాంటి అనుమానాలకు చోటు ఉండదు. తద్వారా స్పష్టముగా తెలియునట్టి విషయమేమనగా, ఈ అలజడులు, అల్లరులకు కారణం కేవలం కొంత మంది దుష్టస్వభావం గలవారే అని, అబ్దుల్లాహ్ బిన్ సబాయే మూలకారకుడని అర్థమవుతుంది. వాస్తవానికి హజ్రత్ ఉస్మాన్ రజి మరియు వారి పాలకులు అన్ని విధాల ఆరోపణల నుండి దూరముగా ఉన్నారు. పాలకులు అనగా హజ్రత్ ఉస్మాన్ రజి నియమించిన గవర్నర్‌లు మరియు పర్యవేక్షకులు. హజ్రత్ ఉస్మాన్ రజి తమ స్వభావిక పరంగా మృదు స్వభావం, దయాగుణంను కల్గియున్నారు. దుష్టుల దుష్కార్యములు, అల్లరులను చూసి నేను ముసల్మానుల రక్తంతో చేతులు తడుపుకోలేను అని సమాధానం ఇచ్చేవారు. అందుకని అనుభవజ్ఞులైన అనుచరులు మరియు హజ్రత్ ముఆవియా సామ్రాజ్య సుస్థిరతకు, శాంతిభద్రతలకు కొన్ని సూచనలు, సలహాలు కూడ ఇచ్చారు. కాని హజ్రత్ ఉస్మాన్ రజి మాత్రం దాతృత్యగుణంతోనే వ్యవహరించసాగారు. కొన్ని సందర్భాలలో ఆరోపణలు చేయు వారి నోటిని మూయించడం కోసం వారి కొన్ని సరైన డిమాండ్లను కూడ తీర్చినారు. విభేదాలకు గల కారణాలు, ఆ కాలపు పరిస్థితులను సరిగా అర్థం చేసుకోవడం కోసం హుజూర్ రజి ఒక గొప్ప విషయాన్ని తెలియజేశారు. హుజూర్ ఇలా తెలిపారు: ఆ కాలపు చరిత్రను అధ్యాయం చేయడం కోసం చాలా జాగ్రతలు తీసుకోవాలి. ఎందుకనగా ఆ కాలం తరువాత ఒక వర్గయుతో గాని, ఇరు వర్గీయులతో గాని సానుభూతిని ప్రదర్శించిన కాలము మరల కనిపించలేదు. ఈ అంశమే చరిత్రను సేకరించు విషయంలో నష్టాన్ని కల్గించును. ఎందుకనగా తీవ్ర శత్రుత్వం లేదా అనవసరమైన అభిమానం ఉన్నచో కథనాలు ఉన్నవి ఉన్నట్లు గా ముందు తరాలకు చేరలేవు. సరియైన చరిత్రను సేకరించుటకు ఒక నిబంధన గలదు. జరిగినటు వంటి ఘటనలు ఒక గొలుసు కట్టులాగా ఉంటాయి. ఏదేని ఒక ఘటనను సరిచూచుటకు ముందుగా ఆ గొలుసు కట్టులో ఆ ఘటన ఉన్నది ఉన్నట్లుగా సరితూగుతుందా లేదా అని చూడవలసి ఉంటుంది. హుజూర్ చేసిన పరిశోధనల సారంశమేమనగా, హజ్రత్ ఉస్మాన్ రజి మరియు ఇతర అనుచరులు కూడ అలజడుల నుండి, లోపాల నుండి దూరముగా ఉన్నారని నిరూపితమవుతుంది. మొత్తానికి వారు చాలా ఉత్తమమైన గుణగణాలను ప్రదర్శించారు. వారి అడుగులు సత్కార్యపు అత్యుత్తమ స్థాయిలో పడేవి. అనుచరులకు హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్‌పై ఎలాంటి అభ్యంతారాలు లేకుండెను. వారు తమ జీవితపు చివరి క్షణాల వరకు విధేయతతోనే నడుచుకున్నారు. హజ్రత్ అలీరజి, హజ్రత్ జుబైర్‌రజి, హజ్రత్ తల్హా రజిలపై చేయు కుట్ర పూరిత ఆరోపణలు కూడ నిరాధరామైనవే. హజ్రత్ ఉస్మాన్ రజిపట్ల అన్సార్‌లు అయిష్టాన్ని కల్గి ఉన్నారని ఆరోపించడం కూడ అసత్యమే. ఎందుకనగా అన్సార్‌కు చెందిన గొప్ప గొప్ప నాయకులందరు కూడ ఆయా అల్లరులు, అలజడులను దూరం చేయుటకు ప్రయత్నించారు.

(తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 11-13)

ఈ ప్రసంగంపై అన్యులు, ఆప్తులు తమ తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు. ఆ ప్రసంగం మొదటి సారి ప్రచురించబడినప్పుడు సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ ఏం.ఏ ఇస్లామీయ కాలేజ్ ప్రొఫేసర్ గారు తొలిపలుకులను వ్రాసారు. ఆ తొలిపలుకులలో వారు విజ్ఞాన వంతుడైన తండ్రికి విజ్ఞాన వంతుడైన కుమారుడు హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారి పేరు ఈ ప్రసంగం చాలా గొప్పది అని చెప్పుటకు సరిపోతుంది. మానవ జీవిత చరిత్ర విషయంలో నాకు కూడ చాలా అనుమానాలు ఉన్నాయి. ముసల్మానులలో గాని, ముస్లిమేతరులలో గాని చాలా తక్కువ మంది రచయితలే హజ్రత్ ఉస్మాన్ రజి ఖిలాఫత్ కాలపు వాస్తవ పరిస్థితుల వరకు చేరుకొని, ఆ పరిస్థితులకు గల కారణాలను, పరస్పరం చేసుకున్న యుద్ధాల ఆంతర్యంను తెలుసుకొటలో సఫలీకృతులైనారని నేను ఖచ్చితముగా చెప్పగలను. హజ్రత్ మిర్జా గారికి పరస్పర యుద్ధాలకు గల కారణాలేమిటో తెలుసుకోవడంలోనే సఫలీకృతులు కాకుండా వారు ఎంతో వివరణాత్మముగా క్రమబద్ధముగా ఆయా ఘటనలను తెలియజేశారు. వాటి వలనే ఖిలాఫత్ వ్యవస్థ చాలా కాలం వరకు కంపిస్తుపోయింది. నా దృష్టిలో ఇంత విశ్లేషణాత్మక వ్యాసం ఇస్లాం చరిత్రపై ఆసక్తి పెంచుకున్న వారికి గతంలో ఎన్నడు లభించలేదు. వాస్తవమేమనగా హజ్రత్ ఉస్మాన్‌రజి ఖిలాఫత్ కాలమును ఎన్ని సార్లు ఆధ్యాయం చేసినా అన్ని సార్లు మనకు ఆయా ఘటనలతో కూడిన ఈ వ్యాసం ఒక గుణపాఠంగా నిలుస్తుంది. (నోట్ ప్రచురణ కర్త, (ఫజల్ మహ్మూద్ జావేద్ ఖాదియాన్) ఇస్లాంమ్మే ఇఖ్తిలాఫాత్ కా ఆఘాజ్ పుట 2, ప్రచురణ సెప్టెంబర్ 1937).

మరల వారు రజి దైవఅభిష్టం (తఖ్దీరే ఇలాహి) అనే ఆంశంపై కూడ మస్జిద్ నూర్ ఖాదియాన్‌లో ఏర్పాటు చేసిన జల్సాలో ప్రసంగించారు. ఆ ప్రసంగం సారంశమేమనగా, ఇది 1919 నాటి జల్సా సాలానకు చెందిన ఘటన. ఈ తఖ్దీరే ఇలాహి కి చెందిన అంశం చాలా కష్టతరము మరియు అతి సూక్ష్మతరమైన అంశం. ఈ అంశంపై చాలా విజ్ఞానపరమైన ప్రసంగాన్ని చేశారు. హుజూర్ రజి ఇలా తెలిపారు: నేను దేవునితో ఎంతో విధేయతతో ఇలా విన్నవించుకున్నాను. ఓ దేవుడా! ఈ వ్యాసాన్ని వినిపించకూడదని నీవు భావించినచో దానిని వినిపించకూడదనే విషయాన్ని నా మనస్సులో మేకులా నాటుము. కాని ఆ వ్యాసాన్ని వినిపించాలనే నా మనస్సు సాక్షమిచ్చింది. వాస్తవానికి ఆ వ్యాసం చాలా కష్టతరమైనది. దానిని అర్థంచేసుకోవడానికి కూడా చాలా వరకు ప్రయత్నించ వలసి ఉంటుంది. ఒకవేళ మీరు ఆ వ్యాసాన్ని అర్థం చేసుకున్నచో మీకు చాలా ప్రయోజనం చేకూరుతుంది. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సానీ రహ్మాహుల్లాహ్ తాలా ఈ ప్రసంగాన్ని అనేకానేక ఉదాహరణల ఆధారాలతో ఈ విధముగా తెలిపారు: హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని ఈ వ్యాసాన్ని ఒక జల్సా సమయంలో ప్రసంగించారు. ఆ జల్సాలో అక్షరాస్యులు నిరక్షరాస్యులు, వివేక వంతులు మందబుద్ధి గలవారు అన్ని రకాల మానవులు ఏకమై ఉన్నారు. వారు ఎంతో ఉత్తమంగా ప్రసంగించారు. అది సాధారణ విధానం కాదు. నిశ్చయముగా వారే దాని హక్కును నెరవేర్చారు. ఖలీఫతుల్ మసీహుస్సానీ ఇలా తెలిపారు: ఇది ఎలాంటి ప్రసంగం? విజ్ఞానానికే ఒక గొప్ప మకుటం వంటింది. ఖజా ఖదర్ సమస్య ప్రాధాన్యతను ,ఆ౯ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అహదీస్‌లను ప్రస్తావించిన తరువాత వారు, తఖ్దీర్‌ను విశ్వసించడం, అల్లాహ్ తాలా ఉనికిని విశ్వసించడం రెండు ఒకదానితో మరొకటి ముడిపడి ఉన్న ఆంశం అని తమ అభిప్రాయమును వ్యక్త పరిచారు. ఆ తరువాత వారు ఖజా ఖదర్ పై ఉన్నటు వంటి భిన్నాభిప్రాయాలను గూర్చి వివరించారు. ఆ౯ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని కథనాల భావాలను సరైన విధానంలో వివరించారు. ఆ తరువాత ఖజా ఖదర్ అంశాన్ని అర్థం చేసుకోక పోవడం వలన మానవుడు నష్టపోయే పెద్ద పెద్ద విషయాలను గూర్చి వివరించారు. మరల సకల రూపాలు అనే సిద్ధాంతంలో ఉన్నటు వంటి లోపాలను తెలియపర్చుతూ ఆరు ఖుర్ఆన్ సూక్తుల ద్వారా ఎంతో సృజన్మాతకముగా, గట్టి ఆధారాలతో వారి సిద్ధాంతాన్ని రద్దు

చేశారు. ఆ తరువాత దాని ఇతర అంశాలను కూడ అసత్యమని నిరూపించారు. దేవుడు ఏమి చేయలేడు, జరుగుతున్నవన్ని ముందే వ్రాసిపెట్టి ఉన్నాయనే వాదనలను ఆధారాలతో ఖండించారు. దైవజ్ఞానం, దైవ అభీష్టం అనే అంశాల కలయికల వలన మానవ ఆలోచనలు దారి తప్పిన విధానంను ఎంతో గొప్పగా విశ్లేషిస్తూ ఆ సమస్యను చాలా అద్భుతముగా వివరించారు. మరల హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబేహ్ రహ్మహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: ఈ ఉపన్యాసం తఖ్దీరే ఇలాహి లోని అన్ని సమస్యలను కూడ చర్చిస్తుంది. అనాధిగా, నూతనంగా తలెత్తుతున్న ఎన్నో ఆరోపణలకు సమాధానంను ఇచ్చారు. తఖ్దీర్ ప్రస్తావనలో వారు ఏడు ఆధ్యాత్మిక స్థాయిలను గూర్చి తెలియపరిచారు. తఖ్దీరే ఇలాహిని పూర్తిగా అర్థం చేసుకొని దాని హక్కులను పూర్తి స్థాయిలో చెల్లించినచో ఆ స్థాయిలు మానవునికి లభించును. (తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట 20-21)

మొత్తానికి ఈ ప్రసంగం కూడ చదువవలసినది. తఖ్దీరే ఇలాహీని గూర్చి ప్రజలు ప్రశ్నలు అడుగుతుంటారు, కావున ఈ ప్రసంగాన్ని తప్పకుండా చదవాలి.

వారి మరో ఉపన్యాసము మలాఇకతుల్లాహ్ (దైవదూతలు) గలదు. 28 డిసెంబర్ 1920 వ తేదీన చేసినది. బైతున్నూర్‌లో రెండు రోజులు ఈ ఉపన్యాసము చేశారు. దైవదూతలు అనే ఈ అంశము ఇస్లాం ప్రాథమిక సూత్రములు, విశ్వాసులలో గలదు. ఈ అంశము చాలా సున్నితమైనను హుజూర్ ఎంతో సులభ రీతిలో విజ్ఞానవంతంగా ప్రస్తావించారు. పవిత్ర ఖుర్‌ఆన్ ఆధారంగా దైవదూతల వాస్తవికత, అవసరము, వారి రకాలు, వారి బాధ్యతలు, సేవలతో పాటు దైవదూతల ఉనికి గురించి నిదర్శనములు, వారి గురించి గల అనుమానాలు, విమర్శలకు వివరంగా గట్టి సమాధానాలు హుజూర్ ఇచ్చిరి. ప్రసంగములో చివరలో దైవదూతలతో సంబంధము పెంచుకొనుట, వారి ద్వారా శుభము పొందుటకు ఎనిమిది మార్గాలను కూడ ప్రస్తావించారు.

(తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 1, పుట15)

అనగా ఒకటి: జిబ్రాయిల్ ఏ వ్యక్తి వద్దకు వచ్చునో అతని వద్ద కూర్చొనుట. సత్కార్యులు, సందేశహరుల సహవాసములో వుండుట. సత్కార్యుల సహవాసమనగా సందేశహరుల సహవాసము. రెండవది: పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపుట. మూడవది: క్షమించుట, విడిచిపెట్టుట, అపోహను వీడే ఆసక్తి మానవునిలో కలుగుట. నాలుగవది: మానవుడు దైవ స్మరణలో నిమగ్నమగుటు. ఐదవది: పవిత్ర ఖుర్‌ఆన్ పఠనము శ్రద్ధగా చేయుట. ఆరవది: ఏ వ్యక్తిపై దైవదూతలు అవతరించెనో అతను రచించిన పుస్తకములను చదువుట. నేటి కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదువుట. దైవదూతలు ప్రత్యేకంగా అవతరించిన ప్రాంతములను మానవుడు సందర్శించుట. అనగా పుణ్యక్షేత్రములను సందర్శించుట. ఏమిదవది: వర్తమాన ఖలీఫాతో సత్సనందబంధము కలిగి వుండుట. వారు ఈ విషయములన్నిటిని అందులో ప్రస్తావించారు. (మలాఇకతుల్లాహ్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 5, పుట 556-561)

5 మార్చి 1921వ తేదీన లాహోర్‌లో ధర్మపు అవసరం గురించి కూడ వారొక లెక్చర్ ఇచ్చారు. అందులో కొందరు విద్యార్థుల ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. దీని వివరములు సారాంశంగా ఇట్లు గలవు. 4 మార్చి 1921వ తేదీన ఒక వాజ్యములో సాక్ష్యము చెప్పుటకు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ లాహోర్ వెళ్లిరి. 4 నుండి 7 మార్చి వరకు అక్కడ వారు విడిది చేసిరి. 5 మార్చి తేదీన కొందరు విద్యార్థులు హుజూర్‌తో భేటి అయినప్పుడు ఈ క్రింది మూడు ప్రశ్నలు అడిగిరి. మొదటిది: అసలు ధర్మము అవసరమే లేదు. దానితో ఎలాంటి లాభము లేదు. కాని కొన్ని బాహ్య ప్రయోజనములు పొందుటకు దానిని అవలంభించినచో తప్పులేదు. దీనిని వివరించండి. రెండవది: ఇతర మతాలకు చెందిన కొందరు వ్యక్తులు సైతం భవిష్యవాణీలు చేస్తారు. కావున ఇస్లాం భవిష్యవాణీలు చేసినచో ఇందులో ఎలాంటి ప్రాధాన్యత లేదు. హజ్రత్ మిర్జా గారి సంస్థ వ్యాపించుట వారి సత్యమునకు సాక్ష్యము కాదు. ఎందుకనగా రష్యాలో లేనిన్‌కు కూడ గొప్ప విజయము లభించినది. ఈ మూడు ప్రశ్నలకు హుజూర్ చాలా నిదర్శనములతో సమాధానాలు ఇచ్చారు. వారిట్లు తెలిపిరి. దైవ ఉనికితో ధర్మ అవసరము ముడిపిడి వున్నది. ధర్మ అవసరము పేరిట ఇది ముద్రించబడినది. వాస్తవానికి దైవ ఉనికితో ధర్మ అవసరము ముడిపిడి వున్నది. దేవుడు వున్నచో ధర్మ అవసరమున్నది. దేవుడు తన దాసులతో మాట్లాడుటయే దేవుని ఉనికికి గట్టి నిదర్శనము. నేటి కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం భవిష్యవాణీలు పూర్తగుచున్నవి. తద్వారా అవి దైవ ఉనికిని నిరూపిస్తున్నవి. రెండవ ప్రశ్నకు హుజూర్ ఇట్లు సమాధానమిచ్చిరి. సందేశహరులు మరియు ఇతరుల భవిష్యవాణీలలో ఒక ప్రాథమిక వ్యత్యాసముంటుంది. ఇతర ప్రజలు కేవలం తమ జ్ఞానముతో భవిష్యవాణీలు చేస్తారు. అవి ఊహకు సంబంధించి వుండును. కాని సందేశహరులు వ్యతిరేక స్థితులలో అల్లాహ్ తఆలా తరపున భవిష్యవాణీ చేస్తారు. అవి విభిన్న కోణములు కలిగి వుంటాయి. వాటిలో వైభవము, అధికార స్వరముంటుంది. మూడవ ప్రశ్నకు ఇట్లు సమాధానమిచ్చిరి. హజ్రత్ మిర్జా గారికి లభించిన ప్రగతి గురించి ముందుగానే హజ్రత్ మిర్జా గారు ప్రకటన చేశారు. దాని ప్రకారమే అభివృద్ధి జరిగినది. కనుక ఇతరులకు కూడ ప్రగతి లభిస్తుంది. హజ్రత్ మిర్జా గారి అభివృద్ధి వారి సత్యమునకు నిదర్శనము కాదని వాదించుట పొరపాటగును.

(తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 6, పుట 1-2)

సారాంశమేమనగా ఇదొక విశ్లేశణాత్మక సుదీర్ఘ అంశము.

దైవ ఉనికి గురించి 1921వ సం॥లో వారొక సుదీర్ఘమైన ఉపన్యాసము చేశారు. ఈ ప్రసంగము 190 పుటలలో వ్యాపించి వున్నది. దాని సారాంశమిట్లు గలదు. దైవ ఉనికి అంశము గురించి వాస్తవాలు, విజ్ఞాన రహస్యములను చాలా పండిత రూపంలో ఎంతో చక్కగా వివరిస్తు 1921వ సం॥లో ప్రసంగించారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ తమ ఈ ప్రసంగములో దైవ ఉనికి గురించి ఎనిమిది నిదర్శనములు, వాటిపై తలెత్తే విమర్శలకు సమాధానములిచ్చారు. దైవ గుణములను ఆధారంగా చేసుకొని దైవ ఉనికిని నిదర్శనములతో సహా వివరించారు. దైవ గుణముల రకములను సైతం తెలిపారు. దైవ ఉనికి గురించి ఐరోపా వాసుల ఆలోచనలు, జర్తిష్టీల అభిప్రాయములు, హిందువుల విశ్వాసములు, ఆర్యుల ఆలోచనలను ఇస్లాం సూచించిన దేవుని గురించి బోధనలను

SUFI AHMAD Sb. Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godavari (Andhra Pradesh)

వివరంగా ప్రస్తావించారు. ఇంతేకాక హుజూర్ తమ ఉపాన్యసములో అన్యారాధన వాస్తవికత, దాని రకములను వివరిస్తు వాటిని ఖండించారు. దైవ దర్శనము, దైవ దర్శన స్థాయిలను, దాని లాభములను, దైవ దర్శనము పొందు పద్ధతి, మార్గములను కూడ వివరించారు.

(తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 6, పుట 6)

వారు తోహ్ఫా షహ్జాద వేల్స్ నామమున వారు మరొక రచన 1921వ సం॥లో రచించారు. యువరాజు వేల్స్ భారత్ వచ్చినప్పుడు వారికి అందించబడినది. దాని సారాంశము ఇట్లు గలదు. ఇంగ్లాండ్ ప్రభుత్వ యువరాజు వేల్స్ డిసంబర్ 1921లో భారత్‌ను సందర్శించారు. ఈ యువరాజు తర్వాత ఎనిమిదవ ఎడ్వర్డ్ గా గుర్తింపు పొంది 1936వ సం॥లో చర్చ్ ఆఫ్ ఇంగ్లాండ్‌తో విభేదించి అధికారమును విడిచి పెట్టారు. వీరు భారత్ వచ్చినప్పుడు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ తుహ్ఫా షహ్జాదహ్ వేల్స్ పేరున ఒక పుస్తకము రచించి అందించారు. హుజూర్ సూచన మేరకు అహ్మదియ్యహ్ జమాఅత్ 3208 సభ్యులు తలసరి ఒక్కొక్క ఆన సమకూర్చి ఈ పుస్తకమును ముద్రించుటకు ఏర్పాట్లు చేశారు. అహ్మదియ్య జమాఅత్ బృందము లాహోర్‌లో 27 ఫిబ్రవరి 1922వ తేదీన పంజాబ్ ప్రభుత్వ మాధ్యమముతో ప్రిన్స్ ఆఫ్ వేల్స్‌నకు ఒక ప్రసంగముతో ఈ పుస్తకమును ఒక అరుదైన కానుక రూపంలో అందించారు. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ చాలా సంక్షిప్తంగా గొప్ప విజ్ఞానరూపంలో రచించిన ఈ పుస్తకములో వర్తమాన ప్రభుత్వముతో విశ్వసనీయతతో పాటు అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులు హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సంక్షిప్త జీవిత చరిత్ర, అహ్మదియ్య జమాఅత్ బోధనల చరిత్ర, దాని స్థాపన ఉద్దేశమును వివరించారు. చివరలో పవిత్ర ప్రవక్త పద్ధతిని ఆచరిస్తు ఇంగ్లాండ్ ప్రభుత్వ కిరీటమునకు వారసులైన వారికి ఇస్లాం సందేశము చాలా ప్రభావిత రూపంలో అందిస్తు ఇస్లాం వైపు ఆహ్వానించారు. యువరాజు వేల్స్ హుజూర్ తరపున అందించబడిన కానుకను స్వీకరించారు. తమ ప్రధాన కార్యదర్శి ద్వారా కృతజ్ఞతలు కూడ తెలిపారు.

(తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 6, పుట 7)

ఇది ఎలాంటి ప్రభావంను చూపినదనగా, యువరాజు వేల్స్ అనంతరం 1936వ సం॥లో ఎనమిదవ ఎడ్వర్డ్‌గా నియమించబడిరి. తర్వాత వారు విభేదాల వలన ఇంగ్లాండ్ అధికారమును విడిచిపెట్టిరి. వారు ఈ కానుకను చాలా గౌరవముతో చూశారు. ఎంతో ఆదరించారు. తమ ప్రధాన కార్యదర్శితో పాటు కృతజ్ఞతలు తెలుపడమే కాకుండా మార్చి 1922లో లాహోర్ నుండి జమ్మూ వరకు ప్రయానిస్తున్నప్పుడు దానిని పూర్తిగా చదివి, చాలా ఆనందించారు. తర్వాత తెలిసిన వివరముల ప్రకారము పుస్తకము చదువుతున్నప్పుడు కొన్ని చోట్ల వారి ముఖము గులాబ్ పుష్పము వలె ప్రకాశించేది. ఇలాగే వారి ఎడికాంగ్ ఇట్లు కూడ తెలిపిరి. పుస్తకము చదువుతున్నప్పుడు వారు ఒక్కోసారి అకస్మాత్తుగా నిలబడేవారు. ఆ సంఘటన జరిగిన కొంత కాలము తర్వాత వారు క్రైస్తవము పట్ల అనాసక్తిని ప్రదర్శించిరి.

జుల్ఫిఖార్ పత్రిక 24 ఏప్రిల్ 1922వ తేదీన ఈ పుస్తకము గురించి ఇట్లు రివ్యూ వ్రాసెను. వీరు అనగా అహ్మదియ్య సంస్థ ద్వితీయ ఖలీఫా ఇస్లాం ప్రచారము పట్ల చూపిన ధైర్యమును మెచ్చుకోక వుండలేము. తుహ్ఫ వేల్స్‌లో అధిక భాగము ఇస్లాం ప్రచారముతో కూడినది. ఇదొక గొప్ప పని. దానిని చూసి అహ్మదియేతరులు కూడ ఈర్ష్య పడకుండా వుండలేక పోయిరి. పత్రిక రంగములో మనము అసూయతో కూడిన దండను మెడ నుండి తొలగించుట అనివార్యము. ఇందుకే మేము ఈ కానుకను చూసి చాలా ఆనందించాము. ఈ కానుకలో గౌరవ రచయిత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సున్నత్‌ను పూర్తిగా ఆచరించారు. ఇస్లాం ఆహ్వానమును చాలా ధైర్యము, సాహసముతో ఇంగ్లాండ్ ప్రభుత్వ వారసునికి అందించారు. రెండవ విషయమేమనగా ఇస్లాంలోని ఏదైనా వర్గము ప్రస్తుత కాలములో ఏదేని పీడనము సృష్టించి అసూయ, కోపముతో ఈ కానుకపై దాడి చేయువచ్చును. ఈ కానుకలో అతిగా పొగిడిన విషయము మాకు ఎక్కడా కనిపించలేదు. నిస్సందేహంగా కొన్ని చోట్లలో గౌరవనీయ మిర్జా గులాం అహ్మద్ గారి జీవిత చరిత్ర సంక్షిప్తంగా వ్రాయబడింది. కాని ఆ సంఘటనలు శాంతిని కాంక్షిస్తు, ప్రభుత్వము పట్ల విశ్వసనీయతను సూచిస్తున్నవి. అశాంతిని కోరే దురభిలాష వర్గమును అల్లాహ్ తఆలా ఎన్నడు సమీపానికి రానివ్వడు, దానిని నాశనం చేయును.

ఇదే విధంగా పంజాబ్‌లోని ఒక పాక్షిక ప్రభుత్వ పత్రిక సివిల్ ఏండ్ మిలిటరి గజెట్ 18 ఏప్రిల్ 1922వ తేదీన ఇట్లు స్వీకరించెను. చాలా ప్రతిభ, విజ్ఞానముతో తమ నిదర్శనములతో చాలా ఉత్తమ రీతిలో ప్రవేశ పెట్టారు. విశాల దృక్పథముతో కూడిన ఇదొక ప్రచార ప్రయత్నము. ప్రిన్స్ వేల్స్ అహ్మదీ అయినను కాకున్నను ఈ పుస్తక ప్రాధాన్యత, ప్రాముఖ్యతలో అనుమానము లేదు. ప్రత్యేకంగా భారత్, ఇంగ్లాండ్‌లో మతము పట్ల ఆసక్తి కలిగిన వారి ఆనందములో తగ్గుదల ఏర్పడదు.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పుట 294).

ప్రపంచములోని ఇతర ప్రదేశములలో కూడ ఈ పుస్తకము చాలా ప్రభావము చూపినది. పశ్చిమ దేశాలలో ఈ పుస్తకము ఇస్లాం ప్రచారము కొరకు ఒక నూతన మార్గమును తెరిచినది. ఆస్ట్రేలియా రాజధాని అయిన వియానాలోని ఒక ప్రొఫెసర్ మూడు భాషలలో నిపులు. వారు దీనిని చదివి చాలా సంతోషము వ్యక్తపరచి, ఇట్లనిరి. నేను వృద్ధుడనైపోయాను లేనిచో ప్రపంచమంతటా దీనిని ముద్రించేవాడిని.

హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాదిఖ్ గారు అమెరికా నుండి ఇట్లు వ్రాసిరి. ఈ పుస్తకము అమెరికాను చాలా ప్రభావితం చేసినది. అమెరికాలోని విద్యావంతులను దృష్టిలో పెట్టుకొని ఈ పుస్తకము వ్రాయబడినట్లు అనిపిస్తుంది. పశ్చిమ దేశాలతో పాటు అఫ్రీకాలో కూడ దీని ప్రభావము కనిపించినది. నైరూబి పవిత్ర లీడర్ ఇట్లు వ్రాసెను. నేను క్రైస్తవుణ్ణి కాదు. కాని క్రైస్తవుల కుటుంబములో జన్మించాను. వారి లిటరేచర్‌ను బాగా అర్థము చేసుకున్నాను. కాని నేను స్వయంగా ఈ పుస్తకముతో పొందినది, నాకు లభించిన ఆనందమును నేను ప్రస్తావించలేను. ఈ పుస్తక రచయిత ముస్లిం అయినను అతడు కొన్ని సంవత్సరాలు క్రైస్తవులలో వున్నట్లు సందేహం కలుగుతుంది. అతడు వారి లిటరేచర్‌ను చాలా శ్రద్ధగా చవిదినాడు. లేనిచో క్రైస్తవులకు ఇటువంటి ప్రత్యేక విషయములను ఇంత ధైర్యముగా వినిపించుట అసాధ్యము. మతము గురించి వ్రాయబడిన ఇంతటి గొప్ప పుస్తకమును నేటి వరకు నేను చదవలేదు. ఇది అసూయరహితమైన గొప్ప స్థాయితో కూడన మొదటి పుస్తకము. (తారీఖే అహ్మదియ్యత్ సం 4, పుట 292-294)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 08, APR 2021 Issue No. 14.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

ఇంకా అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం నామముతో 1924వ సం॥లో చేసిన వారి ఒక ప్రసంగమున్నది. వేంబ్లే కాన్ఫరెన్స్‌లో ఈ పుస్తకపు సారాంశము చదువడబడెను. ఇది 250 పుటలలో వున్న పెద్ద పుస్తకము. 1924వ సం॥లో వేంబ్లే కాన్ఫరెన్స్ నిర్వహించబడెను. తమ తమ ధర్మ విశిష్టతలను ప్రస్తావించాలని ప్రపంచములోని పెద్ద పెద్ద మతాల గొప్ప పండితులకు ఆహ్వానము పంపబడెను. ఇందులో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్‌కు కూడ పాల్గొనాలని ఆహ్వానము పంపబడెను. ఈ కాన్ఫరెన్స్ కొరకు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం నామముతో 24 మే నుండి జూన్ 6 వరకు అనగా రెండు వారాల కంటే తక్కువ వ్యవధిలో ఇంత పెద్ద పుస్తకమును రచించారు. అనంతరం దాని సారాంశమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ సమక్షములో హజ్రత్ చౌధ్రి ముహమ్మద్ జఫ్రుల్లాహ్ ఖాన్ గారు ఈ కాన్ఫరెన్స్‌లో చదివి వినిపించారు. ఈ లెక్చర్ ఎంతటి గొప్ప రీతిలో అరుదైన తరహాలో వ్రాయబడెననగా క్రైస్తవుల పెద్ద పెద్ద నాయకులు కూడ అచేష్టులై ఇట్లనిరి. నిస్సందేహంగా ఈ వ్యాసములో ప్రస్తావించబడిన విషయములు శిక్షణ, నిదర్శనములను చాలా చక్కగా, అందమైన పద్ధతిలో అరుదైన తరహాలో వ్రాయబడెను. ఈ లెక్చర్ ద్వారా అల్లాహ్ తఆలా అహ్మదియ్యద్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం సందేశము ప్రపంచ మతాల పెద్ద పెద్ద నాయకులకు అందించు అవకాశము లభించినది. తద్వారా వారు కూడ ఇస్లాం సత్యమును అంగీకరించక వుండలేక పోయారు. ఇస్లాం మధురమైన బోధనను వివిధ పద్ధతులలో మహా గొప్ప రీతిలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఈ పుస్తకములో వివరించారు. అన్నిటికంటే ముందు వారు సాఫ్వాత్ అధ్యాయపు సూక్తులతో ఇప్పుడు నిర్వహించబడుతున్న ధార్మిక కాన్ఫరెన్స్ వంటి కాన్ఫరెన్స్‌లు నిర్వహించబడు వార్త నేటి కంటే 13 వందల సంవత్సరముల క్రితం పవిత్ర ఖుర్ఆన్ అందించినదని నిరూపించిరి. అనంతరం వారు అహ్మదియ్య సంస్థ పరిచయం చేశారు. అహ్మదియ్యత్ మరియు స్వచ్ఛమైన ఇస్లాం ఒకటే అని వారు గట్టి నిదర్శనములతో రుజువు చేసిరి. తర్వాత ధర్మపు నాలుగు ఉద్దేశములను ప్రస్తావించారు. ఈ అంశములో మొట్ట మొదట దేవుని గురించి ఇస్లాం అభిప్రాయమును వివరంగా తెలిపిరి. మానవుడు తన దేవునితో ఎలా సంబంధము నెరపవలెనని ఇస్లాం ఆశించినదో, దేవుడు మానవునిపై ఎలాంటి బాధ్యతలు మోపినాడో స్పష్టంగా తెలిపిరి. ప్రయత్నములను వదిలి కేవలం అల్లాహ్ తఆలాపైననే భారము వేయవలెనని ఇస్లాం బోధిస్తుందనే సందేహమును హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ తొలగించిరి. ఎలాంటి బాహ్య ప్రయత్నములు చేయవలసిన అవసరం లేదని ముస్లిములు భావిస్తారనే ఆరోపణ వుంది. సాధనములను పూర్తిగా వినియోగించవలెనని, మార్గములను అవలంభించవలెనని ఇస్లాం బోధిస్తుందని పవిత్ర ఖుర్ఆన్ సూక్తులతో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ నిరూపించిరి. దైవముపై నమ్మకము పెట్టుకొను భావము సాధనములను వినియోగించకూడదని కాదు. దీని అర్థము కేవలం సజీవమైన అల్లాహ్‌పై నమ్మకము పెట్టుకొనుట మాత్రమే. అనంతరం నేడు ఇస్లాం మాత్రమే దేవునితో మానవుణ్ణి కలపవచ్చునని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ స్పష్టంగా తెలిపిరి. ఎందుకనగా ఇస్లాం బోధించిన బోధనను ఆచరించి ఒక వ్యక్తి దేవునితో తప్పక కలవవచ్చునని ఇస్లాం ప్రకటన చేసెను. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ మరో సందేహమును దూరము చేస్తూ ఇట్లనిరి. ఇస్లాం బోధనను ఆచరించిన వ్యక్తులు దైవ గుణములకు ప్రతిరూపమగుదురు. ఎందుకనగా వారు దైవగుణములను మొదట తమలో అలవర్చుకొంటారు. అనంతరం ఇతరులకు వారు సంకేతములు చూపుతు దైవ ఉనికి సంపూర్ణ జ్ఞానము అందిస్తారు. నేటి కాలములో ఈ ఉద్దేశము కొరకు అనగా తన ఉనికిని గుర్తించుటకు అల్లాహ్ తఆలా అనుమానాలు లేని పవిత్ర ఉనికి అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్‌ను పంపినాడు. దాని తర్వాత హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ప్రవర్తనల వివిధ కోణముల గురించి వివరంగా చర్చించారు. ప్రవర్తనల గురించి ఇస్లాం బోధన మాత్రమే సంపూర్ణమైనదని వారు నిరూపించారు. ఇతర మతము దీనికి పోటీ పడలేదు. అనంతరం సద్గుణముల సూత్రములు, దుర్గుణముల నుండి దూరముండుటకు మార్గముల గురించి వివరంగా చర్చించారు. ప్రవర్తనలను సరిదిద్దుటకు గల ఇస్లాం బోధనను వారు ప్రస్తావించారు. ఆ తర్వాత నాగరికత గురించి వివరంగా చర్చించారు. చాలా సున్నితమైన పద్ధతిలో నాగరికతకు ప్రవర్తనలకు మధ్య వున్న తేడాను స్పష్టము చేసిరి. అనంతరం సమాజములో వివిధ ప్రజల పర్సపర సంబంధములు ఎలా చక్కబడాలో వివరించారు. ఈ అంశమును మరింత విస్తరిస్తు ప్రభుత్వముల సంబంధములు పరస్పరం ఎలా వుండాలో వివరించారు. వివిధ దేశముల మధ్య కొనసాగే వివాదముల పరిష్కారము కొరకు విలువైన సూత్రములను ప్రస్తావించారు. లీగ్ ఆఫ్ నేషన్స్‌ను ఈ సూత్రముల ఆధారంగా నడిపినచో అది కొనసాగునని సూచించిరి. సారాంశమేమనగా పుస్తకము చివరలో మరణము తర్వాత సంభవించే పరిస్థితులను వివరించారు. పరలోకములో లభించు ఫలితము లేదా శిక్ష వాస్తవికతను కూడ తెలిపిరి. ఈ పుస్తకములో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలను మాత్రమే ప్రస్తావించక ఆయా బోధననలను ఆచరించిన వారిని ఉదాహరణగా ప్రస్తావించారు. వారెలా తమ జీవితములలో ఉద్యమము పుట్టించుకున్నారో, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలు ఏ విధంగా వారిని ప్రభావితం చేసినవో, వారిలోని కొందరు తమ ప్రాణములను త్యాగం చేశారు కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలను విడిచి పెట్టుటకు ఇష్ట పడలేదని తెలిపిరి. చివర్లో అహ్మదియ్యత్‌ను స్వీకరించాలని మొత్తం ప్రపంచమునకు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఆహ్వానము అందించి, వారికిట్లు శుభవార్త అందించిరి. ఈ ఆపదలు దూరమయ్యే కాలము వచ్చినది. ఈ యుగ అవతారుని హస్తమున అందరు ఏకమైనచో వారు ఇహపరలోక సఫలము పొందుతారు. (తారుఫు కుతుబ్ అన్వారుల్ ఉలూమ్, సంపుటి 8, పుట 6-9)

వ్యాసము ముగిసిన తర్వాత అధ్యక్షులు వివిధ రకాలుగా తమ అభిప్రాయములను తెలుపుతు ఇట్లనిరి. నేను ఎక్కువ చెప్పాల్సిన అవసరం లేదు. ఎందుకనగా వ్యాసము స్వయంగా తన విశిష్టత, మధురత్వమును నిరూపించుకున్నది. నేను కేవలం నా తరపున, సభికుల తరపున వ్యాసపు విశిష్టత, గొప్ప విధానము, ఉత్తమ ఆలోచనలు, అద్భుత విశ్లేషణ కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌కు కృతజ్ఞతలే తెలుపుతున్నాను. సభికుల ముఖములు నా ఈ పదాలతో ఏకీభవిస్తున్నాయి. వారు తరపున కృతజ్ఞత తెలుపుటలో నేను పొరపాటుకు పాల్పడడం లేదని సభికులు నమ్ముతున్నట్లు నేను విశ్వసిస్తున్నాను.

ఒక వ్యక్తి హజ్రత్ గారి వద్దకు చేరుకొని ఇట్లు వేడుకొనిరి. నేను భారత దేశములో 30 సం॥లు పని చేశాను. ముస్లిముల పిరిస్థితులు, నిదర్శనములను పఠించాను. ఎందుకనగా నేనొక ధార్మిక ప్రచారకునిగా భారత్‌లో వుంటిని. కాని ఎంతటి స్పష్టంగా, మధురంగా మీరు ఈ అంశమును ప్రస్తావించారో ఇంతకు ముందు నేనెన్నడు వినలేదు. ఈ వ్యాసమును విని అభిప్రాయముల పరంగా, క్రమము పరంగా, నిదర్శముల పరంగా చాలా ప్రభావితమైనాను. నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. మరొకరు వచ్చి ఇట్లు వేడుకొనిరి. ఈ వ్యాసమును వినుటకు నేను ఫ్రాన్స్ నుండి వచ్చాను. క్రైస్తవముపై ఇస్లాంకు నేను ప్రాధాన్యతనిచ్చేవాడిని. ఇస్లాంపై బుద్ ఇజమ్‌కు ప్రాధాన్యత నిచ్చేవాడిని. ఇప్పుడు నేను మీ వ్యాసమును విన్న తర్వాత ఇస్లాం మాత్రమే అన్నిటికంటే ఉత్తమమైన మతమని నేను అంగీకరిస్తున్నాను. మీరు ఎంతటి చక్కగా ఇస్లాంను ప్రవేశపెట్టారో దానికి పోటీగా మరే మతము నిలవలేదు. నా హృదయంపై దీని ప్రభావము చాలా పడినది. ఇంకా అనేక అభిప్రాయములు వున్నవి. ఈ కాన్ఫరెన్స్ కార్యదర్శి అయిన శ్రీమతి షార్పల్స్ చౌధ్రీ గారితో ఇట్లనిరి. నేను మీకు శుభాకాంక్షలు తెలుపుతున్నాను. ప్రజలు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అనంతరం ఆమె ఇట్లనిరి. స్త్రీ, పురుషులు నా వద్దకు వచ్చి దీనిని చాలా ప్రశంసిస్తున్నారు. ప్రొఫెసర్ అయిన ఒక జర్మనీ దేశస్తుడు సమావేశము తర్వాత తిరిగి వెళ్తుండగా రోడ్డుపై నడుస్తున్నప్పుడు ముందుకు వచ్చి హజ్రత్ గారికి శుభాకాంక్షలు తెలిపి, ఇట్లనెను. నా చుట్టు ప్రక్కల పెద్ద పెద్ద ఆంగ్లేయులు కూర్చొని వుండిరి. వారు తమ తొడలపై చేతులు కొట్టుతు ఇట్లనేవారు.

“Rare ideas. One can not hear such idead every-day”

అనగా అరుదైన ఆలోచనలు. ఇటువంటి ఆలోచనలు ప్రతి రోజు ఎవరు వినలేరు. అదే జర్మన్ ప్రొఫెసర్ ఇంకా ఇట్లు తెలిపిరి. కొందరు అచేతనంగా ఇట్లనే వారు.

What a beautiful and true principle.

అనగా ఎంతటి అందమైన, నిజమైన సూత్రములు. ఈ జర్మన్ ప్రొఫెసర్ తన స్వంత అభిప్రాయమును ఇట్లు తెలిపెను. ఈ సందర్భము అహ్మదీయుల కొరకు ఒక శిక్షణ సమయము. అనగా ప్రగతి అవకాశము. ఇది ఎటువంటి సఫలమనగా మీరు వేలాది పౌండ్లు ఖర్చు చేసినను ఈ లెక్చర్ ద్వారా మీకు లభించిన ఇంతటి ఖ్యాతి, సఫలము లభించేది కాదు. బహాయి మతస్తురాలైన ఒక మహిళ లెక్చర్ వినెను. ఆమె మాతో పాటు ఇంటికి సమీపము వరకు వచ్చిరి. ఆమె ఇట్లు తెలిపిరి. నేను బహాయి అభిప్రాయములు కలిగి వుండేది. కాని నేడు ఈ లెక్చర్ విన్న తర్వాత నా అభిప్రాయములు మారిపోయినవి. నేను మీ మరిన్ని లెక్చర్లు వినాలని కోరుకుంటున్నాను. ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు లెక్చర్లు వున్నాయో నాకు తెలిపినచో నేను తప్పకుండా హాజరగుతాను. మరో మహిళ పట్టుబట్టి హుజూర్‌కు తమ ఇంట్లో చాయె విందు ఇచ్చెను. మరొకరు ఇట్లనిరి. మాతృ దేశ అంశము కంటే ఎక్కువ ప్రియమైనదిగా ఈ వ్యాసముండెను.

(అల్ ఫజల్ 23, అక్టోబర్, 1924, పుట 4-5)

సారాంశమేమనగా 18 సం॥ల నుండి 35 సంవత్సరముల మధ్య వయసలు వారు రచించిన విజ్ఞానవంతమైన వజ్రములలోని ఈ కొన్ని విషయములను నేను ప్రస్తావించాను. యవ్వన ఆరంభ కాలము, తర్వాత యవ్వనము. యవ్వనములోని విషయములు ఇవి. ఎలాంటి ప్రాపంచిక విద్య లేని వ్యక్తి విషయములు ఇవి. కాని భాహ్యాంతర విద్యలతో వారు పూరించబడిరి. ఇది హజ్రత్ మసీహ్ మౌఊవూద్ అలైహిస్సలాం సత్యమునకు, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి సత్యమునకు కూడ ఒక సంకేతము. ఈ 17 సంవత్సరముల కాలములోని విషయములను మాత్రమే నేను ప్రస్తావించాను. కొన్ని ఖిలాఫత్ కంటే పూర్వపు విషయములు, మరికొన్ని వారి ఖిలాఫత్ తర్వాత విషయములు. ఈ 17 సం॥ల కాలములో వారు ప్రస్తావించిన విషసయములలోని 50వ భాగము లేదా వందవ శాతం కూడ ప్రస్తావించలేక పోయాను. చాలా పుస్తకముల పరిచయం చేయగలనని నేను భావించితిని. ఇంకా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఖుత్బాలు, పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషణలు వేరే వున్నాయి. అవి విజ్ఞాన రహస్యములు కలిగి వున్నవి. వాటిలో విద్యలు, జ్ఞానముల నదులు ప్రవహిస్తున్నవి. ఇంకా వివిధ సమితులలో ప్రపంచానికి మార్గదర్శకం అందించారు. చాలా వరకు ముద్రించబడిన ఈ నిధిని కూడ జమాఅత్ సభ్యులు పఠించవలెను. అల్లాహ్ తఆలా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు స్థాయి అంతస్థులను పెంచుగాక!

పాకిస్తాన్ పరిస్థితుల కొరకు కూడ దుఆ చేయండి. అల్లాహ్ తఆలా అక్కడి ప్రజలకు శాంతి, సంతృప్తి, నిలకడతో కూడిన జీవితము గడుపుటకు అనుగ్రహించుగాక! వ్యతిరేకుల దాడులు, కుట్రలను తమ కరుణతో నిశనము చేయుగాక!

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz